జర్నలిస్ట్ డైరీ

తెలుగు దినపత్రిక



సంపుటి :13 | సంచిక :66 | ఆదివారం | 8-11-2026 | పేజీలు:8 | వెల:రు 3

https://www.epaperjournalistdiary.com/

ట్రంప్‌ను ఇకపై నమ్మలేం'

- అమెరికా దాడుల భయంతో ప్రజలకు అయోడిన్ మాత్రలు పంచుతున్న ఇరాన్!
- అమెరికా నుంచి సైనిక దాడి జరగవచ్చనే ఆందోళనలతో అప్రమత్తమైన ఇరాన్
- అణు కేంద్రాల సమీపంలో నివసించే ప్రజలకు అయోడిన్ మాత్రలు పంపిణీ
- రేడియోధార్మికత నుంచి థైరాయిడ్ గ్రంథిని కాపాడేందుకు ఈ చర్య
- విదేశీ మీడియా కథనాలను ఖండించిన ఇరాన్.. కానీ మాత్రల పంపిణీని ధ్రువీకరించిన వైనం
- ఇరాన్ అణు కార్యక్రమంపై అమెరికా కఠిన వైఖరితో పెరిగిన ఉద్రిక్తతలు



02

నా వెనుక ఏ రాజకీయ పార్టీ లేదు..

- రాజకీయ ప్రవేశంపై వస్తున్న ఊహాగానాలకు తెర
- దేవుడు, అభిమానులు, ప్రజలే తన బలమన్న ధనుష్
- బీజేపీ మద్దతు ఉందన్న ప్రచారాన్ని పరోక్షంగా ఖండన
- 'ఓమ్' ఆడియో వేడుకలో కీలక వ్యాఖ్యలు
- ఈ నెల 20న ప్రేక్షకుల ముందుకు సినిమా
- వేడుకలో అభిమానులకు ఎదురైన అసౌకర్యంపై విచారం
- ఘటనకు బాధ్యత తనదేనంటూ క్షమాపణలు



02



పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు దీపావళి శుభాకాంక్షలు.

సెలవు

దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని మా కార్యాలయానికి ఆదివారం సెలవు. సోమవారం సంచిక వెలువడదు. పునర్దర్శనం మంగళవారం.

- ఎడిటర్

ప్రాజెక్టుల్లో నీళ్లన్నీ తాగునీటికే!

ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు రావొచ్చన్న సీఎం రేవంత్‌రెడ్డి

- ప్రాజెక్టుల్లో ఉన్న నీరు తాగునీటి అవసరాలకే సరిపోతుందని స్పష్టీకరణ
- రైతులు ఎక్కువ నీరు అవసరమయ్యే పంటలకు దూరంగా ఉండాలని సూచన
- ఆరుతడి పంటల సాగుతోనే గడ్డు పరిస్థితులను ఎదుర్కోవాలని పిలుపు
- సంక్రాంతి తర్వాత అన్ని జిల్లాల్లో పర్యటిస్తానని ప్రకటన
- మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు పనిచేయడం లేదని విమర్శ
- కాళేశ్వరం, ఎల్‌నినో అంశాలపై ప్రత్యేక అసెంబ్లీ సమావేశాల్లో చర్చకు సిద్ధమని సవాల్
- గడ్డం పెంచుకున్నంత మాత్రాన తనలా మారలేరంటూ కేటీఆర్‌పై వ్యాఖ్యలు

ఎల్‌నినో ప్రభావంతో వచ్చే ఎనిమిది నెలలు గడ్డు పరిస్థితులు ఎదురయ్యే అవకాశం ఉందని, రైతులు ఆరుతడి పంటలనే సాగు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రాజెక్టుల్లో నీటిమట్టాలు తగ్గుతున్నాయని, ప్రస్తుతం తాగునీటికే ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉందని స్పష్టం చేశారు. ఎల్‌నినో, కాళేశ్వరం, జలవనరుల వినియోగంపై డిసెంబర్‌లో ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తామని ప్రకటించారు. సంక్రాంతి తర్వాత 'ప్రజాబలం' కార్యక్రమంతో అన్ని జిల్లాల్లో పర్యటించి రైతులకు అండగా నిలుస్తానని భరోసా ఇచ్చారు. మరోవైపు మక్తల్-నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పనులు వేగంగా సాగుతున్నాయని, హైదరాబాద్ నుంచి లగచర్ల వరకు పారిశ్రామిక హబ్‌గా అభివృద్ధి చేస్తామని వెల్లడించారు.

హకీంపేట, తెలంగాణ బ్యూరో:
ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు ఎదురయ్యే అవకాశముందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. ప్రస్తుతం ప్రాజెక్టుల్లో అందుబాటులో ఉన్న నీరు తాగునీటి అవసరాలకే సరిపోతుందని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో ఎండల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎక్కువ నీరు అవసరమయ్యే వరి వంటి పంటల సాగుకు దూరంగా ఉండి, ఆరుతడి పంటలకే ప్రాధాన్యమివ్వాలని కోరారు.

-మిగతా 2 లో





04

తిరుపతి కౌంటింగ్ కేంద్రంలో టెన్షన్..

- ఒకేచోట పులివర్తి నాని, చెవిరెడ్డి భాస్కరరెడ్డి కుటుంబాలు
- తిరుపతి రూరల్ జడ్పీటీసీ టీడీపీ అభ్యర్థిగా ధనలక్ష్మి.. వైసీపీ అభ్యర్థిగా చెవిరెడ్డి కుమారుడు
- ఈ క్రమంలో కౌంటింగ్ కేంద్రానికి వచ్చిన నాని, చెవిరెడ్డి కుటుంబాలు
- ఇరు వర్గాలు ఒకే చోట ఉండటంతో వేడెక్కిన వాతావరణం



05

వైసీపీ ఎమ్మెల్సీ అప్పిరెడ్డిపై అక్రమ కేసు పెట్టారు..

- ఇది దుర్మార్గం..అంబటి రాంబాబు
- బ్యాలెట్ బాక్స్ మాయం చేయడాన్ని అడ్డుకున్నందుకే ఈ చర్యలన్న వైసీపీ నేత అంబటి
- న్యాయం కోసం ధర్నా చేస్తుంటే లాఠీచార్జ్ చేశారని విమర్శ
- టీడీపీ నేతలు, అధికారులు, పోలీసులు కలిసిపోయారని ఆరోపణ
- గుంటూరు జిల్లాలో వేడెక్కిన రాజకీయ వాతావరణం

ఎమ్మెల్సీపై డెకాయిటీ కేసులా?

రాష్ట్రంలో ఎమర్జెన్సీని తలపించే పాలన నడుస్తోంది...వైసీపీ అధినేత జగన్ ఫైర్



- ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి అరెస్టును ఖండించిన జగన్
- బ్యాలెట్ బాక్సుల తరలింపును ప్రశ్నించినందుకు అరెస్టు చేశారని ఆరోపణ
- చంద్రబాబు సర్కారుపై వైసీపీ అధినేత జగన్ ఫైర్
- టీడీపీ పాలన ఎమర్జెన్సీని తలపిస్తోందని విమర్శ

తాడేపల్లి, అమరావతి, ఏపీ బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :
వైసీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి అరెస్టును ఆ పార్టీ అధినేత జగన్ తీవ్రంగా ఖండించారు. ఎన్నికల అక్రమాలను ప్రశ్నిస్తూ శాంతియుతంగా నిరసన తెలిపిన వారిపై తప్పుడు కేసులు బనాయించి, నిర్బంధించడం దుర్మార్గమని మండిపడ్డారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎమర్జెన్సీని తలపించే పాలన నడుస్తోందని, ఇది అత్యంత హేయమని సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా విమర్శించారు.
వెంగళాయ పాలెం నుంచి రూమ్‌కు వెళ్లాల్సిన బ్యాలెట్ బాక్సులను మధ్యలో నల్లపాడు వద్ద ఎందుకు దించారన్న జగన్ గురువారం పరిషత్ ఎన్నికల పోలింగ్ ముగిశాక, గుంటూరు రూరల్ మండలం వెంగళాయ పాలెం నుంచి నాగార్జున యూనివర్సిటీ లోని స్ట్రాంగ్ రూమ్‌కు వెళ్లాల్సిన బ్యాలెట్ బాక్సులను మధ్యలో నల్లపాడు వద్ద ఎందుకు దించారని జగన్ ప్రశ్నించారు. ఈ అక్రమాన్ని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని, శాంతియుతంగా ఆందోళన చేస్తున్న తమ పార్టీ నేతలు, కార్యకర్తలపై

-మిగతా 2 లో

అమెరికా సంచలన ఆఫర్!

- ఇరాన్ అణు రహస్యాలు చెబితే రూ.166 కోట్లు..
- ఇరాన్ అణు కార్యక్రమంపై సమాచారానికి అమెరికా భారీ రివార్డు
- వివరాలిచ్చిన వారికి 20 మిలియన్ డాలర్ల వరకు నజరానా
- ట్రంప్ హెచ్చరికల నేపథ్యంలో యూఎస్ సెంట్రల్ కమాండ్ ప్రకటన
- అవసరమైతే సమాచారదారులకు పునరావాసం కల్పిస్తామని వెల్లడి
- అణు కేంద్రాలు, పరికరాలు, శాస్త్రవేత్తల వివరాలు ఇవ్వాలని సూచన
- సిగ్నల్, టోర్ ద్వారా రహస్యంగా సమాచారం పంపే అవకాశం
- చర్చల ద్వారా సమస్య పరిష్కారానికి సిద్ధమన్న ఇరాన్ అధ్యక్షుడు



02



02

దేశ ప్రజలకు రాష్ట్రపతి, ప్రధాని దీపావళి శుభాకాంక్షలు

- వికసిత్ భారత్ నిర్మాణంలో యువత భాగస్వాములు కావాలని రాష్ట్రపతి ముర్ము పిలుపు
- పర్యావరణ పరిరక్షణ, సౌభ్రాతృత్వానికి ప్రాధాన్యమివ్వాలని సూచన
- సద్గుణాల విజయానికి దీపావళి ప్రతీక అని రాష్ట్రపతి సందేశం
- జవాన్లతో కలిసి దీపావళి జరుపుకోనున్న ప్రధాని మోదీ
- ఉపరాష్ట్రపతితో దీపావళి శుభాకాంక్షలు పంచుకున్న మోదీ

పొంగులేటి కంపెనీకి రూ.6,825 కోట్ల టెండరా?

- కొడంగల్--నారాయణపేట--మక్తల్ ఎత్తిపోతల పథకంలో అక్రమాలు జరిగాయంటూ కేటీఆర్ ఆరోపణలు
- మంత్రి పొంగులేటి కంపెనీకి ప్రయోజనం చేకూర్చేలా టెండర్లు ఖరారు చేశారని విమర్శ
- పోటీలోని ఇతర సంస్థలు నామమాత్రమైనవేనని కేటీఆర్ ఆరోపణ
- చివరి వరకు ఒక్క కంపెనీ మాత్రమే పోటీలో మిగిలిందని వ్యాఖ్య
- ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.1,450 కోట్ల నుంచి రూ.6,825 కోట్లకు పెరిగిందని వెల్లడి
- భారీగా వ్యయం పెరిగినా ఇప్పటివరకు ఒక్క చుక్క నీరు అందలేదని విమర్శ



హైదరాబాద్:
కొడంగల్-నారాయణపేట-మక్తల్ ఎత్తిపోతల పథకం టెండర్లలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి చెందిన కంపెనీకి ప్రయోజనం చేకూరేలా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఈ ప్రాజెక్టు టెండర్ల ప్రక్రియలో పారదర్శకత లేదని, తమకు అనుకూలమైన సంస్థలకే పనులు దక్కేలా వ్యవహారాన్ని నడిపించారని విమర్శించారు.

-మిగతా 2 లో

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

ట్రంప్‌ను ఇకపై నమ్మలేం'..

న్యూఢిల్లీ



అమెరికాతో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో ఇరాన్ ప్రభుత్వం కీలక ముందు జాగ్రత్త చర్యలు చేపట్టింది. తమ అణు కేంద్రాలపై అమెరికా సైనిక దాడి చేయవచ్చనే ఆందోళనల మధ్య, ఆయా కేంద్రాల సమీపంలో నివసించే ప్రజలకు అయోడిన్ మాత్రలను పంపిణీ చేస్తోంది. అణు ప్రమాదం జరిగినప్పుడు వెలువడే రేడియోధార్మిక అయోడిన్ నుంచి థైరాయిడ్ గ్రంథిని కాపాడుకోవడానికి ఈ మాత్రలు ఉపయోగపడతాయి. ఈ పరిణామం ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతల తీవ్రతను తెలియజేస్తోంది. లండన్‌కు చెందిన 'ది టైమ్స్' పత్రిక కథనం ప్రకారం.. ఇరాన్ ఆరోగ్య మంత్రిత్వ శాఖకు చెందిన ఓ అధికారి ఈ విషయాన్ని ధ్రువీకరించారు. అణు కేంద్రాలకు రెండు నుంచి మూడు కిలోమీటర్ల పరిధిలో ఈ మాత్రలను పంపిణీ చేస్తున్నామని, ఇది యుద్ధ సమయాల్లో తీసుకునే ఒక సాధారణ చర్య అని ఆయన పేర్కొన్నట్టు ఆ పత్రిక తెలిపింది. "అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను ఇకపై నమ్మలేమని, ఆయన దాడులకు దిగే అవకాశం ఉంది" అని ఆ అధికారి వ్యాఖ్యానించినట్లు కథనంలో పేర్కొన్నారు. మరోవైపు, ఇరాన్ అణు కార్యక్రమాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసేందుకు అవసరమైతే మరిన్ని సైనిక చర్యలు చేపట్టే అంశాన్ని అమెరికా అధికారులు చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా అత్యంత పటిష్ఠమైన భద్రత కలిగిన 'పికాక్స్ మౌంటెన్' అణు కేంద్రాన్ని లక్ష్యంగా చేసుకునే అవకాశంపై కూడా చర్చలు జరుగుతున్నాయి. దాడుల పునరుద్ధరణపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని స్వయంగా ట్రంప్ వ్యాఖ్యానించడం ఈ ఆందోళనలకు మరింత బలాన్నిచ్చింది. గతంలో ఇరు దేశాల మధ్య జరిగిన సైనిక దాడులు, ప్రతిదాడుల నేపథ్యంలో తాజా పరిణామాలు అంతర్జాతీయంగా ఆందోళన కలిగిస్తున్నాయి. ఇరాన్ అధికారికంగా ఖండించినప్పటికీ, అణు కేంద్రాల వద్ద అయోడిన్ మాత్రల పంపిణీ జరగడం.. సంభావ్య దాడి ముప్పును ఎదుర్కొనేందుకు ఆ దేశం ఎంత తీవ్రంగా సన్నద్ధమవుతోందో సూచిస్తోంది.

నా వెనుక ఏ రాజకీయ పార్టీ లేదు..

న్యూఢిల్లీ



ప్రముఖ నటుడు ధనుష్ తన రాజకీయ ప్రవేశంపై వస్తున్న ఊహాగానాలకు ఫుల్ క్లారిటీ ఇచ్చారు. తన వెనుక ఏ రాజకీయ పార్టీ లేదని, దేవుడు, తన అభిమానులు, ప్రజలు మాత్రమే తనకు అండగా ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. చెన్నైలో జరిగిన తన తాజా చిత్రం 'ఓమ్' ఆడియో విడుదల కార్యక్రమంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. గత కొంతకాలంగా ధనుష్ రాజకీయాల్లోకి రాబోతున్నారని, ముఖ్యంగా బీజేపీ ఆయనకు మద్దతు ఇస్తోందని ప్రచారం జరుగుతోంది. తన అభిమాన సంఘాలను సంక్షేమ సంస్థలుగా మార్చడం, భారీగా సభ్యులను చేర్పించడం వంటి పరిణామాలతో ఈ ఊహాగానాలు మరింత బలపడ్డాయి. ఈ నేపథ్యంలో తొలిసారిగా మౌనం వీడిన ధనుష్, ఈ పుకార్లకు చెక్ పెట్టారు. ఆయన మాట్లాడుతూ.. "నా గురించి ఎన్నో పుకార్లు ప్రచారంలో ఉన్నాయి. నా వెనుక కొందరు వ్యక్తులు ఉన్నారని, మరికొందరు నాకు అండగా నిలుస్తున్నారని రకరకాలుగా చెబుతున్నారు. కానీ, వాస్తవం అది కాదు. దేవుడు నన్ను నడిపిస్తున్నాడు, నా అభిమానులు నా వెన్నంటి ఉన్నారు, ప్రజలు నా పక్షాన నిలుస్తున్నారు. ఇంతకు మించి నా వెనుక ఎవరూ లేరు" అని స్పష్టం చేశారు. దీంతో తనను ఏ రాజకీయ పార్టీ లేదా వ్యక్తి నడిపించడం లేదని ఆయన పరోక్షంగా తెలియజేశారు.'ఓమ్' చిత్రంలో ధనుష్‌తో పాటు మలయాళ సూపర్ స్టార్ మమ్ముట్టి, సాయి పల్లవి, శ్రీలీల కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా ఈ నెల 20న థియేటర్లలో విడుదల కానుంది.

అభిమానులకు క్షమాపణలు

ఇదిలా ఉండగా.. 'ఓమ్' ఆడియో వేడుక జరిగిన ప్రాంగణంలో తీవ్ర గందరగోళం నెలకొంది. సామర్థ్యానికి మించి జనం రావడంతో సరైన పాసులు ఉన్న వేలాది మంది అభిమానులు కూడా లోపలికి ప్రవేశించలేకపోయారు. ఈ ఘటనపై ధనుష్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. జరిగిన అసౌకర్యానికి పూర్తి బాధ్యత తనదేనని అంగీకరిస్తూ, అభిమానులకు క్షమాపణలు చెప్పారు.

కివీస్‌పై భారత్ ఉత్కంఠ విజయం!



వెల్లింగ్టన్: న్యూజిలాండ్‌తో జరిగిన రెండో వన్డేలో టీమిండియా నాలుగు పరుగుల తేడాతో ఉత్కంఠ విజయం సాధించింది. వర్షం కారణంగా మ్యాచ్ అంతరాయం కలిగించడంతో డక్‌వర్త్ లూయిస్ విధానంలో భారత్‌ను విజేతగా ప్రకటించారు. ఈ గెలుపుతో ఐదు వన్డేల సిరీస్‌లో టీమిండియా 2-0 ఆధిక్యంలో నిలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ జట్టు భారత బౌలర్ల ధాటికి 41 ఓవర్లలో 134 పరుగులకే ఆలౌటైంది. కివీస్ బ్యాటర్లలో డారెల్ మిచెల్ 55 పరుగులతో అర్ధశతకం సాధించగా, సాంట్నర్ 31 పరుగులు చేశాడు. భారత బౌలర్లలో అక్షర్ పటేల్, కాంబోజ్, నబీ తలో రెండు వికెట్లు పడగొట్టి ప్రత్యర్థిని కట్టడి చేశారు. స్వల్ప లక్ష్య ఛేదనలో భారత్ కూడా వెల్లింగ్టన్ పిచ్‌పై తడబడింది. రోహిత్ శర్మ 23, శ్రేయాస్ అయ్యర్ 30 పరుగులతో రాణించగా, కేఎల్ రాహుల్ 26 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. కివీస్ బౌలర్లు జేమీసన్, డఫీ చెరో మూడు వికెట్లు తీసి భారత బ్యాటర్లను ఇబ్బంది పెట్టారు. ఆట వర్షం కారణంగా నిలిచిపోయే సమయానికి భారత్ ఏడు వికెట్ల నష్టానికి 113 పరుగులు చేసింది. డక్‌వర్త్ లూయిస్ లెక్కల ప్రకారం అప్పటికి భారత్ నిర్దేశిత లక్ష్యానికి నాలుగు పరుగుల ఆధిక్యంలో ఉండటంతో విజయం దక్కింది. వాతావరణం బౌలర్లకు అనుకూలించినప్పటికీ న్యూజిలాండ్ చివరి వరకు పోరాడలేకపోయింది. కివీస్ బ్యాటర్లను ఇబ్బందులకు గురిచేసిన గుర్నూర్ బ్రార్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది.

పొంగులేటి కంపెనీకి రూ.6,825 కోట్ల టెండరా?

(మొదటి తరువాయి)

ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు. కొడంగల్-నారాయణపేట-మక్తల్ ఎత్తిపోతల పథకానికి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం టెండర్లు ఆహ్వానించగా, మంత్రి పొంగులేటికి చెందిన కంపెనీ కూడా పోటీలో పాల్గొందని కేటీఆర్ పేర్కొన్నారు. టెండర్లలో పాల్గొన్న మిగతా కంపెనీలన్నీ కేవలం కాగితాలపై ఉన్న నామమాత్రపు సంస్థలేనని ఆరోపించారు. చివరి వరకు ఒక్క కంపెనీ మాత్రమే పోటీలో మిగిలి, ఆ సంస్థకే పని దక్కేలా వ్యవహారం సాగిందని విమర్శించారు. టెండర్ల ప్రక్రియను ముందుగానే తమకు అనుకూలంగా మలుచుకున్నారని మండిపడ్డారు. ఈ ఎత్తిపోతల పథకం అంచనా వ్యయం భారీగా పెరిగిందని కేటీఆర్ వివరించారు. 2014లో సుమారు రూ.1,450 కోట్లుగా ఉన్న ప్రాజెక్టు వ్యయం ప్రస్తుతం రూ.6,825 కోట్లకు చేరిందని తెలిపారు. అంటే దాదాపు ఐదు రెట్లు పెరిగిందని పేర్కొన్నారు. ఇంత భారీగా ప్రజాధనాన్ని ఖర్చు చేస్తున్నప్పటికీ ఇప్పటివరకు ఈ ప్రాజెక్టు ద్వారా రైతులకు ఒక్క చుక్క నీరు కూడా అందలేదని విమర్శించారు. ప్రాజెక్టు నిర్మాణం పేరుతో అంచనా వ్యయాన్ని భారీగా పెంచడమే కాకుండా, టెండర్ల ప్రక్రియను కూడా తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారని కేటీఆర్ ఆరోపించారు. ప్రభుత్వ పనుల్లో పారదర్శకత ఉండాలని, ప్రజాధనం ఖర్చు చేసే విషయంలో జవాబుదారీతనం పాటించాలని అన్నారు. టెండర్లలో అన్ని సంస్థలకు సమాన అవకాశాలు కల్పించకుండా, తమకు అనుకూలమైన కంపెనీలకే పనులు అప్పగించే విధంగా వ్యవహరించడం సరికాదని కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.

ప్రాజెక్టుల్లో నీళ్లన్నీ తాగునీటికే!

(మొదటి తరువాయి)

ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వ్యవసాయ ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. కష్టకాలంలో ప్రజలకు అండగా నిలవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, అందరూ కలిసికట్టుగా పరిస్థితులను ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. మూడు రోజుల కొడంగల్ నియోజకవర్గ పర్యటనలో భాగంగా శనివారం హకీంపేట, దుద్యాల మండలాల్లో నిర్వహించిన మెగా రైతుమేళా, ఇండస్ట్రియల్ ఎక్స్‌పోను సీఎం ప్రారంభించారు. పారిశ్రామికవేత్తలతో సమావేశమై పెట్టుబడులు, పరిశ్రమల ఏర్పాటుపై చర్చించారు. హకీంపేటలో నిర్మిస్తున్న ఎడ్యుకేషన్ హబ్ పనులను పరిశీలించారు. అనంతరం నిర్వహించిన సభలో మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం, సాగునీటి లభ్యత, ప్రాజెక్టుల పరిస్థితి, రాష్ట్ర అభివృద్ధి అంశాలపై మాట్లాడారు. సంక్రాంతి తర్వాత రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పర్యటించి ప్రజలు, రైతుల సమస్యలను తెలుసుకుంటానని ప్రకటించారు.ప్రపంచవ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావం ఉండే అవకాశాలున్నాయని, అయితే తెలంగాణలోనే కరువు వచ్చినట్లు బీఆర్ఎస్ నేతలు ప్రచారం చేస్తున్నారని రేవంత్‌రెడ్డి విమర్శించారు. బావాబామ్మర్దులు ఊళ్లపై పడి అబద్ధాలు చెబుతున్నారని వ్యాఖ్యానించారు. వారి మాటలు నమ్మి రైతులు నష్టపోవద్దని హెచ్చరించారు. వాతావరణ పరిస్థితులను అంచనా వేసుకొని పంటల ఎంపిక చేసుకోవాలని సూచించారు. నీటి లభ్యతపై స్పష్టత లేకుండా అధిక నీటి అవసరమయ్యే పంటలు వేస్తే రైతులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. అందువల్ల ఆరుతడి పంటల సాగుపై దృష్టి పెట్టాలని కోరారు. మేడిగడ్డ నుంచి నీటిని ఎత్తిపోసుకోకపోవడం వల్లే ఆంధ్రప్రదేశ్‌కు నీళ్లు వెళ్తున్నాయంటూ బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని సీఎం పేర్కొన్నారు. మేడిగడ్డ బ్యారేజీలో 16 టీఎంసీల నీరు ఉంటేనే కన్నెపల్లి నుంచి నీటిని ఎత్తిపోసుకునే అవకాశం ఉంటుందని వివరించారు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల గేట్లు దించే పరిస్థితి కూడా లేదన్నారు. బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతి కారణంగానే ఈ మూడు బ్యారేజీలు ప్రస్తుతం పనిచేయడం లేదని ఆరోపించారు. ప్రాజెక్టుల నిర్వహణ, మరమ్మతుల విషయంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో నిర్మించిన దేవాదుల ప్రాజెక్టు, వైఎస్సార్ ప్రారంభించిన ప్రాజెక్టులే ప్రస్తుతం రైతులకు, ఖమ్మం జిల్లాకు అండగా నిలుస్తున్నాయని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. పాలమూరు ప్రాంతం నుంచి గెలిచిన కేసీఆర్ భారీ బడ్జెట్ ఖర్చు చేసినప్పటికీ అక్కడి ప్రాజెక్టులను పూర్తి చేయలేదని విమర్శించారు. ప్రాణహిత--చేవెళ్ల ప్రాజెక్టును పక్కనపెట్టి పేరు, స్థలం, అంచనాలు మార్చి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు బీఆర్ఎస్ పాలనలోనే కూలిపోయిందని ఆరోపించారు. ప్రాజెక్టుల నిర్మాణం, ఖర్చులు, వాటి ప్రస్తుత పరిస్థితిపై ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత గత పాలకులపై ఉందన్నారు. ఎల్‌నినో ప్రభావం, కాళేశ్వరం ప్రాజెక్టు అంశాలపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం తెలిపారు. ఈ అంశాలపై చర్చించేందుకు వచ్చే డిసెంబరులో ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలంటూ స్పీకర్ అనుమతి కోరుతున్నామని వెల్లడించారు. సభలో ఈ రెండు అంశాలపైనా సమగ్రంగా చర్చించేందుకు సిద్ధమని బీఆర్ఎస్‌కు సవాల్ విసిరారు. ప్రాజెక్టుల పరిస్థితి, నీటి లభ్యత, గతంలో తీసుకున్న నిర్ణయాలపై సభా వేదికగా చర్చ జరగాలని అభిప్రాయపడ్డారు. కొడంగల్--నారాయణపేట--మక్తల్ ఎత్తిపోతల పథకం అంచనాలు పెంచడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేస్తున్న విమర్శలపైనా రేవంత్‌రెడ్డి స్పందించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కొడంగల్ ప్రాంతానికి ఏం చేశారని ప్రశ్నించారు. గతంలో ప్రాజెక్టుల కోసం భూములు కోల్పోయిన రైతులకు ఎకరాకు రూ.2 లక్షల పరిహారం ఇచ్చేందుకు కూడా కేసీఆర్ ప్రభుత్వం ముందుకు రాలేదని ఆరోపించారు. తమ ప్రభుత్వం మాత్రం భూములు కోల్పోతున్న రైతులకు ఎకరాకు రూ.20 లక్షల వరకు పరిహారం అందిస్తోందని చెప్పారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. హైదరాబాద్--లగచర్ల ప్రాంతాన్ని ఢిల్లీ--నోయిడా తరహాలో అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ ప్రాంతంలో పెట్టుబడులు పెట్టేందుకు పెద్ద కంపెనీలు ఆసక్తి చూపుతున్నాయని చెప్పారు. హకీంపేటలో 250 ఎకరాల విస్తీర్ణంలో ఎడ్యుకేషన్ హబ్ నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. పరిశ్రమలు, విద్యాసంస్థలు, మౌలిక వసతుల అభివృద్ధితో కొడంగల్ ప్రాంత రూపురేఖలు మారనున్నాయని అన్నారు. స్థానిక యువతకు విద్య, ఉపాధి అవకాశాలు పెరిగేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వివరించారు. కేటీఆర్ వేషభాషలు మార్చుకున్నంత మాత్రాన ప్రజలు నమ్మరని రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. గడ్డం పెంచుకున్నంత మాత్రాన తనలా మారలేరని వ్యాఖ్యానించారు. తాను గత మూడేళ్లుగా గంట కూడా సెలవు తీసుకోకుండా పనిచేస్తున్నానని చెప్పారు. సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తమ తీర్పును వెల్లడించారని పేర్కొన్నారు. అబద్ధాలు ప్రచారం చేస్తున్న కుటుంబాన్ని ప్రజలు బహిష్కరించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

దీపావళి ధమాకా..

-దేశవ్యాప్తంగా రూ.5 లక్షల కోట్ల వ్యాపారం!
-ఒక్క ఢిల్లీలోనే రూ.80,000 కోట్ల టర్నోవర్ అంటున్న సీటీఐ
-స్వదేశీ వస్తువులు, చేతివృత్తుల ఉత్పత్తులకు భారీ గిరాకీ
-రికార్డు స్థాయిలో 55 శాతం పెరిగిన ఆటోమొబైల్ అమ్మకాలు
-నష్టాల నుంచి కోలుకుని లాభాల బాట పట్టిన ఢిల్లీ వ్యాపారులు



న్యూఢిల్లీ

దేశవ్యాప్తంగా దీపావళి పండుగ సీజన్ వ్యాపార వర్గాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది. ఈ సీజన్‌లో సుమారు రూ.5 లక్షల కోట్ల భారీ వ్యాపారం జరుగుతుందని ఛాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ (సీటీఐ) అంచనా వేసింది. దేశ రాజధాని ఢిల్లీలోనే దాదాపు రూ.80,000 కోట్ల వాణిజ్యం నమోదయ్యే అవకాశం ఉందని వెల్లడించింది. సీటీఐ చైర్మన్ బ్రిజేష్ గోయల్ మాట్లాడుతూ.. ఈ పండుగ సీజన్ దేశవ్యాప్తంగా వ్యాపారులకు గొప్ప అవకాశాలను తెచ్చిపెట్టిందని అన్నారు. ముఖ్యంగా వినియోగదారుల నుంచి స్వదేశీ ఉత్పత్తులకు బలమైన డిమాండ్ కనిపిస్తోందని తెలిపారు. గత నెలలో ర్యాలీలు, నిరసనల కారణంగా వ్యాపార నష్టాలను ఎదుర్కొన్న ఢిల్లీ వ్యాపారులు, ఈ దీపావళి అమ్మకాలతో ఆ నష్టాలను పూడ్చుకుని లాభాల బాట పడతామని ఆశిస్తున్నారని ఆయన వివరించారు. దేశవ్యాప్తంగా ఆర్థిక కార్యకలాపాలు సానుకూలంగా ఉన్నాయని చెప్పడానికి ఆటోమొబైల్ అమ్మకాలే నిదర్శనమని గోయల్ పేర్కొన్నారు. ఇటీవల విడుదలైన నివేదిక ప్రకారం.. రిటైల్ ఆటోమొబైల్ అమ్మకాలు 55 శాతం పెరిగాయని ఆయన తెలిపారు. ముఖ్యంగా ప్యాసింజర్ వాహనాలు 70 శాతం, ద్విచక్ర వాహనాలు 52 శాతం, త్రీ-వీలర్లు 110 శాతం వృద్ధిని నమోదు చేశాయని, ఇది బలమైన వినియోగదారుల డిమాండ్‌కు సంకేతమని అన్నారు. ఈ ఏడాది పండుగ సీజన్‌లో స్వదేశీ వస్తువులకే ప్రజలు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని గోయల్ తెలిపారు. మట్టి ప్రమిదలు, దేవుళ్ల విగ్రహాలు, హస్తకళా ఉత్పత్తులు, గోడ అలంకరణ వస్తువులు, శుభ్-లాభ్, ఓం వంటి సాంప్రదాయ చిహ్నాలకు మంచి డిమాండ్ కనిపిస్తోందన్నారు. స్థానిక కళాకారులు, చేతివృత్తి నిపుణులు తయారుచేసిన వస్తువుల అమ్మకాలు గణనీయంగా పెరిగాయని చెప్పారు. జీఎస్టీ సంస్కరణలు కూడా భారతీయ ఉత్పత్తులకు మరింత గుర్తింపునిచ్చి, స్థానికంగా తయారైన వస్తువులకు డిమాండ్‌ను బలోపేతం చేశాయని సీటీఐ తన ప్రకటనలో పేర్కొంది. వీటితో పాటు ఎఫ్ఎంసీజీ, కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఎలక్ట్రానిక్స్, వస్త్రాలు, ఫ్యాషన్ అపెరల్, మొబైల్ ఫోన్లు, గృహోపకరణాలు, ఫర్నిచర్ వంటి రంగాల్లో కూడా భారీ వ్యాపారం జరుగుతుందని అంచనా. ఈ పండుగ సమయంలో దేశవ్యాప్తంగా సుమారు 5 కోట్ల బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారని, ఇది కూడా అమ్మకాలను పెంచుతోందని తెలిపారు. ఢిల్లీలోని చాందినీ చౌక్, సదర్ బజార్, కమలా నగర్, రాజౌరీ గార్డెన్, లజపత్ నగర్ వంటి ప్రధాన మార్కెట్లు కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్నాయి. మొబైల్ ఫోన్లు, గిఫ్టులు, డ్రై ఫ్రూట్స్, దుస్తులు, ఎలక్ట్రానిక్ వస్తువుల కొనుగోళ్లు జోరుగా సాగుతున్నాయని, ఇది రాజధానిలో పుంజుకున్న వ్యాపార కార్యకలాపాలకు సూచిక అని గోయల్ పేర్కొన్నారు.

ఎమ్మెల్సీపై డెకాయిటీ కేసులా?..

(మొదటి తరువాయి)



లాఠీఛార్జ్ చేయడం దారుణమన్నారు. తప్పు చేసి, బ్యాలెట్ బాక్సులు మార్చే ప్రయత్నం చేస్తూ, మళ్లీ తమ వారిపైనే అక్రమ కేసులు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏకంగా ఒక ఎమ్మెల్సీపై డెకాయిటీ, దొంగతనం కేసులు పెట్టడం కంటే దుర్మార్గం ఏముంటుందని నిలదీశారు.

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుంటే, ప్రశ్నించిన వారిని అరెస్టు చేసి జైలుకు పంపుతారా?

ఈ సందర్భంగా చంద్రబాబును ఉద్దేశించి, "ఈ స్థానిక ఎన్నికల్లో నామినేషన్ల నుంచి బ్యాలెట్ బాక్సుల వరకు అన్నింటినీ రిగ్గింగ్ చేస్తున్నారు. ఈ రకంగా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుంటే, ప్రశ్నించిన వారిని అరెస్టు చేసి జైలుకు పంపుతారా? అధికార, పోలీసు బలంతో అక్రమాలు దాచిపెట్టలేరు. మీ అప్రజాస్వామిక పద్ధతులను దేశమంతా చూస్తోంది. ప్రజలు మీకు తగిన బుద్ధి చెబుతారు" అని జగన్ తన ట్వీట్‌లో హెచ్చరించారు

అమెరికా సంచలన ఆఫర్!

న్యూఢిల్లీ



ఇరాన్ అణు కార్యక్రమానికి సంబంధించిన కీలక సమాచారం అందించిన వారికి అమెరికా భారీ నజరానా ప్రకటించింది. వివరాలు ఇచ్చిన వారికి 20 మిలియన్ డాలర్ల (సుమారు రూ.166 కోట్లు) వరకు బహుమతి అందిస్తామని వెల్లడించింది. శుక్రవారం యూఎస్ సెంట్రల్ కమాండ్ ఈ ప్రకటన విడుదల చేసింది. సమాచారం అందించే వారికి అవసరమైతే పునరావాసం కూడా కల్పిస్తామని స్పష్టం చేసింది. అమెరికా విదేశాంగ శాఖకు చెందిన 'రివార్డ్స్ ఫర్ జస్టిస్' కార్యక్రమం కింద ఈ ఆఫర్‌ను ప్రకటించారు. ఇరాన్ అణు కేంద్రాలు, అక్కడ ఉపయోగించే పరికరాలు, అణు కార్యక్రమంలో భాగస్వాములైన శాస్త్రవేత్తలు, ఇతర సిబ్బందికి సంబంధించిన వివరాలను అందించాలని కోరింది. సిగ్నల్ లేదా టోర్ ఆధారిత మార్గాల ద్వారా సమాచారాన్ని రహస్యంగా పంపవచ్చని సూచించింది. అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ (ఐఏఈఏ) నిబంధనలను ఇరాన్ ఉల్లంఘిస్తోందని, సెంట్రిఫ్యూజ్‌ల వంటి కీలక పరికరాల ఉత్పత్తి, నిల్వలపై పర్యవేక్షణకు ఆటంకం ఏర్పడిందని అమెరికా ఆరోపించింది. మరోవైపు, ఫ్లోరిడాలోని వెస్ట్ పామ్ బీచ్‌లో మాట్లాడిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అమెరికా దాడులు చేయకపోయి ఉంటే ఇజ్రాయెల్ ఉనికికే ప్రమాదం ఏర్పడేదని, ఇరాన్ అణ్వాయుధాలను సంపాదించి ఉంటే వాటిని ఉపయోగించేదని వ్యాఖ్యానించారు. గత ఎనిమిది నెలల ఘర్షణలో ఇరాన్ ఆర్థికంగా, సైనికంగా దెబ్బతిన్నదని, ప్రస్తుతం ఒప్పందం కోసం ప్రయత్నిస్తోందని పేర్కొన్నారు. మధ్య ఇరాన్‌లోని 'పికాక్స్ మౌంటెన్' సహా ఒకటి రెండు ప్రాంతాలపై ఇంకా దృష్టి సారించాల్సి ఉందని తెలిపారు. ట్రంప్ వ్యాఖ్యలను ఇరాన్ అధికారులు ఖండించారు. పికాక్స్ మౌంటెన్‌కు అణు కార్యకలాపాలతో సంబంధం లేదని స్పష్టం చేశారు. మరోవైపు, సంక్షోభాన్ని చర్చల ద్వారా పరిష్కరించుకోవడానికి తమ దేశం సిద్ధంగా ఉందని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ఇటీవల ప్రకటించారు. అమెరికా రివార్డు ప్రకటన, ట్రంప్ హెచ్చరికలతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి.

దేశ ప్రజలకు రాష్ట్రపతి, ప్రధాని దీపావళి శుభాకాంక్షలు

న్యూఢిల్లీ

దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భారతీయ విలువలను అనుసరిస్తూ వికసిత్ భారత్ నిర్మాణంలో యువత ఉత్సాహంగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమివ్వాలని, సమాజంలో సౌభ్రాతృత్వంతో మెలగాలని సూచించారు. దేశంలో, విదేశాల్లో నివసిస్తున్న భారతీయులందరికీ హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. దీపావళి పండుగకు సాంస్కృతికంగా, ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాధాన్యం ఉందని రాష్ట్రపతి పేర్కొన్నారు. రావణుడిపై విజయం సాధించిన అనంతరం శ్రీరాముడు అయోధ్యకు తిరిగి వచ్చిన సందర్భంలో ప్రజలు దీపాలు వెలిగించి స్వాగతం పలికారని గుర్తుచేశారు. ఈ వేడుక రామరాజ్య శుభారంభానికి ప్రతీకగా నిలిచిందన్నారు. చెడు లక్షణాలపై సద్గుణాల విజయం, కష్టాల నుంచి విముక్తి పొంది సుఖసంతోషాలతో కూడిన జీవితం ప్రారంభం కావడాన్ని దీపావళి సూచిస్తుందని తెలిపారు. శుభారంభాల కోసం గణేశుడిని, సంపద, శ్రేయస్సు కోసం మహాలక్ష్మిని పూజిస్తూ అందరి సంతోషం కోసం ప్రార్థిస్తారని వివరించారు. దేశ ప్రజలందరికీ ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం కలగాలని ఆకాంక్షించారు. మరోవైపు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా దీపావళి సందర్భంగా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ చీకటిపై వెలుగుల విజయానికి, చీకటిని పారదోలాలన్న సంకల్పానికి ప్రతీక అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆరోగ్యం, శ్రేయస్సు నిండాలని ఆకాంక్షించారు. ఏటా ఉత్సాహంగా దీపావళి జరుపుకుంటానని, ఈసారి కూడా సరిహద్దుల్లో దేశాన్ని కాపాడుతున్న వీర జవాన్లతో కలిసి పండుగ చేసుకోనున్నట్లు వెల్లడించారు.

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

రూ. 11.59 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు మరియు పార్కుల నిర్మాణానికి శంకుస్థాపన!

రంగారెడ్డి జిల్లా బ్యూరో, నవంబర్ 07 (జర్నలిస్ట్ డైరీ) :

మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎఫ్సిఐ కాలనీ ,విడియో కాలనీ,ప్రగతి ఎన్ క్లేవ్ ,సత్య లక్ష్మీ నగర్, అరబిందో కాలనీ,జయప్రకాష్ నారాయణ్ నగర్, అల్లూరి సీతారామరాజు నగర్, నాగార్జున , శ్రీదేవి ఎన్ క్లేవ్, నాగార్జున ఎన్ క్లేవ్, మేఘున ఎన్ క్లేవ్,ప్రశాంత్ నగర్,కృష్ణ సాయి ఎన్ క్లేవ్, ఎచ్చేంటి స్వర్ణ పూరి కాలనీలలో రూ. 11 కోట్ల 59 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు, వరద నీటి కాల్వ నిర్మాణం ,పార్క్ అభివృధి నిర్మాణం పనులకు , స్మశాన వాటిక అభివృద్ధి నిర్మాణం పనులకు తాజా మాజీ కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన పియేసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమం మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గం మరియు కాలనీల అభివృద్దే ధ్యేయంగా ప్రజల సౌకర్యార్థం మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎఫ్సీఐ కాలనీ , విడియో కాలనీ, ప్రగతి ఎన్ క్లేవ్ , సత్య లక్ష్మీ నగర్, అరబిందో కాలనీ, జయప్రకాష్ నారాయణ్ నగర్, అల్లూరి సీతారామరాజు నగర్, నాగార్జున , వియెస్పీ , శ్రీదేవి ఎన్ క్లేవ్, నాగార్జున ఎన్ క్లేవ్, మేఘున ఎన్ క్లేవ్, ప్రశాంత్ నగర్,కృష్ణ సాయి ఎన్ క్లేవ్, ఎచ్ఎంటీ స్వర్ణ పూరి కాలనీలలో రూ. 11 కోట్ల 59 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు, వరద నీటి కాల్వ నిర్మాణం , పార్క్ అభివృధి నిర్మాణం పనులకు , స్మశాన వాటిక అభివృద్ధి నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగినది అని, సీసీ రోడ్ల పనులు మరియు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, కాలనీల వాసులకు నేటితో ఉపశమనం లభించింది అని తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని , శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అగ్రభాగాన నిలబెడుతామని తెలిపారు.సంక్షేమం మరియు అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకం లో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన , అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని తెలియచేసారు. అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని , నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని ప్రజలకు ట్రాఫిక్ రహిత , సుఖవంతమైన , మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని,అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని అదేవిధంగా వరద నీటి కాల్వ నిర్మాణం పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, వర్షపు నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడాలని అధికారులకు చెప్పడం జరిగినది. పనుల్లో





జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించడం జరిగినది , ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామని , ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని చెప్పడం జరిగినది.
అదేవిధంగా పార్కు లను సుందర శోభిత వనంలు గా తీర్చిదిద్దుతామని , కాలనీ వాసులకు చక్కటి ప్రశాంతమైన వాతావరణం కల్పిస్తామని, పార్క్ లో వాకింగ్ చేసేవారికి, వృద్ధులు సేదతీరడానికి, పిల్లలకు ఆటవిడుపు గా పార్క్ లను తీర్చిదిద్దుతామని తెలియచేశారు.స్మశాన వాటిక లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని, స్మశాన వాటిక చుట్టూ ప్రహరీ గోడ నిర్మిస్తామని, దహన వాటిక , స్నానపు గదులు , విశ్రాంతి గదులు నిర్మిస్తామని, స్మశాన వాటిక ను త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకుంటామని తెలియచేశారు.
శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని , అన్నివేళలో ప్రజలకు అందుబాటులోకి ఉంటానని , మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, మియాపూర్ డివిజన్ మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని పునరుద్ఘాటించారు.

శంకుస్థాపన చేసిన కార్యక్రమాలరూపాయలు వివరాలు :

మంజూరైన అభివృధి పనుల వివరాలు

1.) ఎఫ్సీఐ కాలనీ వీడియో కాలనీలో రూ.52 యాభై రెండు లక్షల రూపాయలు అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సి సి రోడ్ల నిర్మాణం పనులకు.
2).ప్రగతి ఎనక్లేవ్ కాలనీలో రూ. 63 అరవై మూడు లక్షల రూపాయల అంచన వ్యయంతో నూతనంగా చేపట్టబోయే బీటీ రోడ్డు సి సి రోడ్ల నిర్మాణం పనులకు.
3).సత్యలక్ష్మి నగర్ కాలనీలోని రాజధార్బార్ నుండి గుర్నాధం చెరువు వరకు రూ. 63 ఆరవై మూడు లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే (బాక్స్ డ్రైన్) వరద నీటి కాలువ నిర్మాణం పనులకు.
4) బొల్లారం మెయిన్ రోడ్డ్ నుండి అరబిందో కాలనీ మీదుగా గుర్నాధం చెరువు వరకు రూ.1 ఒక్క కోటి 62 అరవై రెండు లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే (=జజ బాక్స్ డ్రైన్) వరద నీటి కాలువ నిర్మాణం పనులకు.
5). బొల్లారం మెయిన్ రోడ్డు జయ ప్రకాష్ నారాయణ్ నగర్ కాలనీ మీదుగా విశ్వనాథ గార్డెన్ వరకు రూ.1 ఒక్క కోటి 66 అరవై ఆరు లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే మోడల్ రోడ్డు నిర్మాణం పనులకు.
6). అల్లూరి సీతారామరాజు నగర్ కాలనీలో రూ.75 డెబ్భై ఐదు లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సి సి రోడ్ల నిర్మాణం పనులకు.
7). నాగార్జున, వి ఎస్ పి, శ్రీదేవి ఎనక్లేవ్ కాలనీలలో రూ.1ఒక కోటి 28 ఇరవై ఎనిమిది లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సి సి రోడ్ల నిర్మాణం పనులకు.లి
8). నాగార్జున, మేఘున ఎన క్లేవ్ కాలనీలలో పార్కుల అభివృధి పనులు, మక్తా మహబూబ్ పేట్ విలేజ్ గల స్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణం కొరకు రూ. 1 ఒక్క కోటి ఇరవై తొమ్మిది లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే నిర్మాణం పనులకు.
9). ప్రశాంత్ నగర్ కాలనీలో రూ. 1ఒక్క కోటి ఇరవై ఆరు లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సిసి రోడ్ల నిర్మాణం పనుల కోరకు.
10). ప్రశాంత్ నగర్ కాలనీలో పార్కుల అభివృద్ధి కొరకు మరియు ఎఫ్సిఐ కాలనీలో పార్కు అభివృద్ధి కొరకు రూ. 80 ఎనభై లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టబోయే నిర్మాణం పనులనుకు
11). కృష్ణ సాయి ఎనక్లేవ్ కాలనీలో రూ.41 నలభై ఒక్క లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టబోయే సి,సి రోడ్డు నిర్మాణం పనులనుకు.
12). హెచ్ఎంటి స్వర్ణపురి కాలనీలో రోడ్ నెంబర్ 3,7,8,10 లలో రూ. 71 డెబ్భై ఒక్క లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సి,సి రోడ్ల నిర్మాణం పనులకు.లి
పైన పేర్కొన్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగినది అని తెలియచేసారు.
ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, మహిళా సోదరీమణులు , కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చట్టాన్‌పల్లి ఆర్ఓబి నిర్మాణంలో జాప్యానికి రాష్ట్ర ప్రభుత్వ నిధులే ఆటంకం

- బీజేపీ నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



రంగారెడ్డి జిల్లా బ్యూరో, నవంబర్ 07 (జర్నలిస్ట్ డైరీ) :

చట్టాన్‌పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఎల్సి-27) నిర్మాణంపై ఎమ్మెల్యే కార్యాలయం ప్రకటనల నేపథ్యంలో ప్రాజెక్టుకు సంబంధించిన వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. 2023లోనే మక్తమాదారం రోడ్డులో ఆర్ఓబి నిర్మాణానికి శంకుస్థాపన జరిగిందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరో 50 శాతం నిధులు సమకూర్చేలా ప్రాజెక్టు రూపొందించారని తెలిపారు. అనంతరం డిజైన్ మార్పుల కారణంగా నిర్మాణ ప్రక్రియలో జాప్యం జరిగిందని పేర్కొన్నారు.
2024 ఆగస్టు 19న రైల్వే బోర్డు రాష్ట్ర ప్రభుత్వాల వాటా నిధులు విడుదల కాకపోతే కొన్ని ఆర్ఓబి పనులను 100 శాతం రైల్వే నిధులతో చేపట్టే అవకాశాన్ని పరిశీలించాలని నిర్ణయించిందని వివరించారు. ఎంపీ డీకే అరుణ 2025 జూన్ 8, సెప్టెంబర్ 24 తేదీల్లో రైల్వే శాఖకు లేఖలు రాసి, రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయని నేపథ్యంలో చట్టాన్‌పల్లి ఆర్ఓబి ను పూర్తిగా రైల్వే నిధులతో నిర్మించేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు గుర్తుచేశారు.
రాజకీయ ప్రకటనల కంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అధికారిక లేఖల ద్వారా ప్రాజెక్టు జాప్యానికి సంబంధించిన వాస్తవాలు ప్రజలకు తెలియాలని ఆయన అన్నారు. చట్టాన్‌పల్లి ఆర్ఓబి నిర్మాణాన్ని మరింత ఆలస్యం చేయకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా కార్యదర్శి ఈసునాతి శ్రీనివాస్, మోహన్ సింగ్ నాయక్, వీరేందర్ నాయక్, మిద్దె గణేష్, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నూతనంగా జడ్జిగా ఎంపికైన ఆగిరు లక్ష్మీ ప్రసాద్‌కు అంజయ్య యాదవ్ అభినందనలు



రంగారెడ్డి జిల్లా బ్యూరో, నవంబర్ 07 (జర్నలిస్ట్ డైరీ) :

షాద్ నగర్ పట్టణానికి చెందిన ఆగిరు లక్ష్మీ ప్రసాద్ నూతనంగా జడ్జిగా ఎంపిక కావడంతో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ శనివారం ఆయన నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా లక్ష్మీ ప్రసాద్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. న్యాయమూర్తిగా ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు నటరాజన్, కౌన్సిలర్ ఎస్పీ శివ, మాజీ కౌన్సిలర్లు వెంకట్రాంరెడ్డి, నందకిషోర్, నాయకులు చీపిరి రవి యాదవ్, జమాల్ ఖాన్, శివాజీ నాయక్, సాయి యాదవ్, వెంకటేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 11న తమ్మిడికుంట చెరువు ప్రారంభోత్సవం ఏర్పాట్లను పరిశీలించిన పిఈసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ

రంగారెడ్డి జిల్లా బ్యూరో, నవంబర్ 07 (జర్నలిస్ట్ డైరీ) :

మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఖానామెట్ లో గల తమ్మిడికుంట చెరువు పునరుద్ధరణ, సుందరీకరణ మరియు అభివృద్ధి పనులను హైడ్రా కమిషనర్ ఎవి రంగనాథ్ , కూకట్పల్లి జోనల్ కమిషనర్ మయాంక్ సింగ్ , మరియు ఉన్నతాధికారులతో కలిసి పరిశీలించిన పియెసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.
ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ తమ్మిడి కుంట చెరువు సుందరీకరణ మరియు అభివృద్ధి పనులలో వేగం పెంచాలని, పనులు తుది దశలో ఉన్నాయి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా 11.11.26 బుధవారం రోజున ప్రారంభోత్సవం చేసుకోవడం జరుగుతుంది అని కావున పనులలో వేగం పెంచాలని తెలియచేశారు. చెరువు దశ దిశ మారినది అని, చెరువు ఆక్రమణలను తొలగించి చెరువును పూర్వ వైభవానికి తెచ్చేలా చర్యలు తీసుకోవడం జరిగినది అని, చెరువు పరిధిలో జరిగిన కబ్జాలు, నిర్మాణాలను తొలగించి పూర్తి స్థాయిలో రక్షణ చర్యలు చేపట్టడం జరిగినది అని, కుంచించుకుపోయిన చెరువు విస్తీర్ణాన్ని కాపాడి, నాలాల పునరుద్ధరణ మరియు సుందరీకరణ పనులను వేగవంతం చేయడం జరిగినది అని తెలియచేశారు.త్వరలోనే చెరువు ను అన్ని హంగులతో అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలియచేశారు. చెరువులో కలుషిత నీరు కలవకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని, చెరువు చుట్టూ డ్రైనేజీ పైప్ లైన్ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని , ఎస్టీపీ నీ నిర్మిస్తామని, ప్రజలకు చక్కటి ఆహ్లాదకరమైన. ప్రశాంతమైన వాతావరణం కల్పిస్తామని, చెరువు సుందరీ కరణ మరియు అభివృద్ధి పనుల పై అధికారులకు పలు సలహాలు , సూచనలు ఇవ్వడం జరిగినది అని



తెలియచేశారు. అదేవిధంగా చెరువు సుందరికరణ లో భాగంగా చెరువు కట్ట పటిష్టం పరిచేలా పునరుద్ధరణ , మురుగు నీరు చెరువు లో కలవకుండా ప్రత్యేకంగా చెరువు చుట్టూ నిర్మించే మురుగు నీటి మల్లింపు పైప్ లైన్ నిర్మాణం మరియు అలుగు మరమ్మత్తులు, చెరువు కట్ట బలోపేతం , పునరుద్ధరణ పనులు, వాకింగ్ ట్రాక్ వంటి పనులు చేపడుతామని తెలియచేసారు. చెరువు సంరక్షణ లో భాగంగా చెరువు చుట్టూ ఫెన్సింగ్ (కంచె) నిర్మాణం మరియు చెరువు యొక్క అలుగు నిర్మాణము మరియు చెరువు సుందరికరణ పనులు చేపడుతున్నాం అని , చెరువు సుందరికరణ మరియు అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని అధికారులకు తెలియచేశారు అదేవిధంగా ప్రణాళిక తో పనులు చేపట్టాలని తెలియచేసారు . అదేవిధంగా చెరువులను సంరక్షణిచడమే ధ్యేయంగా పనిచేస్తున్నాం అని అన్నారు. అదేవిధంగా తమ్మిడి కుంట చెరువు ను సుందరవనం గా , శోభితవర్ణం గా తీర్చిదిద్దుతామని, అదేవిదంగా చెరువు ల చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి చెరువు ల ను సంరక్షిస్తామని తెలియచేసారు . చెరువు ల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మల్లింపు పైప్ లైన్ నిర్మాణం పనుల గూర్చి అధికారులకు పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది . ప్రజలకు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తామని చెప్పడం జరిగినది , తామర పువ్వులను పెంచి కలుషితం కాకుండా చెరువును సుందరీకరిస్తామని చెప్పటం జరిగినది . చెరువులను సుందరీకరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ,చెరువులు కలుషితం కాకుండా మరియు కబ్జాలకు గురికాకుండా చెరువులను పూర్తి స్థాయి లోసంరక్షిస్తామని , చెరువు చుట్టూ పెన్సింగ్ ఏర్పాటు చేసి వాకింగ్ ట్రాక్ ను ఏర్పాటు చేసి , ప్రజలకు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తామని, అలాగే నియోజకవర్గం లోని అన్ని చెరువులను పూర్తి స్థాయిలో సుందరీకరిస్తామని చెప్పటం జరిగినది చెరువుల పరిరక్షణకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటామని తెలియచేసారు.
ఈ కార్యక్రమంలో హైడ్రా అధికారులు , నాయకులు కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

మీడియన్ మార్కెట్ రీసెర్చ్ కంపెనీలో ఘనంగా దీపావళి సంబరాలు

- ఉద్యోగులకు బహుమతుల పంపిణీ చేసిన సౌత్ ఫీల్డ్ హెడ్ శ్రీనివాస్ రెడ్డి

జర్నలిస్ట్ డైరీ హైదరాబాద్ నవంబర్ 07:-







హైదరాబాద్: ప్రముఖ మార్కెటింగ్ రీసెర్చ్ సంస్థ అయిన మీడియన్ మార్కెట్ రీసెర్చ్ కంపెనీలో దీపావళి వేడుకలు ఎంతో ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగాయి. సంస్థ సౌత్ ఫీల్డ్ హెడ్ శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో ఈ వేడుకలను నిర్వహించారు.దీపావళి పండుగ సందర్భంగా కార్యాలయాన్ని ప్రత్యేకంగా అలంకరించి ఉద్యోగులంతా వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సౌత్ ఫీల్డ్ హెడ్ శ్రీనివాస్ రెడ్డి ఉద్యోగులందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.సంస్థ పురోగతి కోసం శ్రమిస్తున్న సిబ్బందిని అభినందిస్తూ వారికి స్వీట్ బాక్సులు, ప్రత్యేక గిఫ్టులను స్వయంగా అందజేశారు.యాజమాన్యం చూపిన ఆదరణ, అందించిన ప్రోత్సాహానికి ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ, మిఠాయిలు పంచుకుంటూ దీపావళి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో సౌత్ ఫీల్డ్ హెడ్ శ్రీనివాస్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్స్ ప్రశాంత్,లక్ష్మినారాయణ,దీప,వేణి, కంపెనీ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

పులివెందులలో వైసీపీకి మరో షాక్..
జడ్పీటీసీ స్థానాన్నికైవసం చేసుకున్న టీడీపీ

-1463 ఓట్ల తేడాతో టీడీపీ అభ్యర్థి భారతి విజయం
-ఇటీవలే మున్సిపల్ ఎన్నికల్లోనూ వైసీపీ పరాజయం
-జడ్పీటీసీ విజయంతో టీడీపీ శ్రేణుల్లో మిన్నంటిన సంబరాలు



పులివెందుల, కడప, జిల్లా బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :
వైసీపీకి దాని కంచుకోట అయిన పులివెందులలో మరో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో అక్కడ పరాజయం పాలైన వైసీపీ... తాజాగా పరిషత్ ఎన్నికల్లోనూ ఓటమిని చవిచూసింది. ఈరోజు జరుగుతున్న ఓట్ల లెక్కింపులో పులివెందుల జడ్పీటీసీ స్థానాన్ని తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకుంది.పులివెందుల జడ్పీటీసీ స్థానంలో టీడీపీ అభ్యర్థి భారతి విజయం సాధించారు. ఆమె తన సమీప వైసీపీ అభ్యర్థిపై 1,463 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. కొన్ని రోజుల క్రితం జరిగిన పులివెందుల మున్సిపల్ ఎన్నికల్లోనూ టీడీపీ ఘనవిజయం సాధించిన విషయం తెలిసిందే. ఇప్పుడు జడ్పీటీసీ ఎన్నికల్లోనూ అదే ఫలితం పునరావృతం కావడంతో వైసీపీ శ్రేణులు తీవ్ర నిరాశలో మునిగిపోయాయి.

టీడీపీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం

మున్సిపాలిటీ తర్వాత ఇప్పుడు పరిషత్ ఎన్నికల్లోనూ విజయం సాధించడంతో పులివెందుల టీడీపీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. పార్టీ నేతలు, కార్యకర్తలు బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. వరుస విజయాలతో టీడీపీ శ్రేణుల్లో జోష్ కనిపిస్తోంది

తిరుపతి కౌంటింగ్ కేంద్రంలో టెన్షన్..
ఒకేచోట పులివర్తి నాని, చెవిరెడ్డి భాస్కరరెడ్డి కుటుంబాలు

-తిరుపతి రూరల్ జడ్పీటీసీ టీడీపీ అభ్యర్థిగా ధనలక్ష్మి.. -వైసీపీ అభ్యర్థిగా చెవిరెడ్డి కుమారుడు
-ఈ క్రమంలో కౌంటింగ్ కేంద్రానికి వచ్చిన నాని, చెవిరెడ్డి కుటుంబాలు
-ఇరు వర్గాలు ఒకే చోట ఉండటంతో వేడెక్కిన వాతావరణం



తిరుపతి,జిల్లా బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :
రాష్ట్రవ్యాప్తంగా జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొనసాగుతుండగా, తిరుపతిలోని కౌంటింగ్ కేంద్రంలో ఒక ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. రాజకీయ ప్రత్యర్థులైన టీడీపీ ఎమ్మెల్యే పులివర్తి నాని, వైసీపీ మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి కుటుంబాలు ఒకే కేంద్రానికి చేరుకోవడం స్థానికంగా ఉత్కంఠ రేపింది.వివరాల్లోకి వెళితే, తిరుపతి రూరల్ జడ్పీటీసీ స్థానానికి వైసీపీ తరఫున చెవిరెడ్డి భాస్కరరెడ్డి తనయుడు హర్షిత్ రెడ్డి పోటీ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో, ఓట్ల లెక్కింపును పర్యవేక్షించేందుకు చెవిరెడ్డి తన భార్యతో కలిసి కౌంటింగ్ కేంద్రానికి వచ్చారు. అదే సమయంలో, ఇదే స్థానం నుంచి టీడీపీ అభ్యర్థి ధనలక్ష్మి తరఫున పులివర్తి నాని తన భార్య సుధారెడ్డితో కలిసి అక్కడికి చేరుకున్నారు. దీంతో ఇరు వర్గాలు ఒకేచోట ఉండటంతో వాతావరణం కాస్త వేడెక్కింది.

"అన్నా.. ఇద్దరం ఒకే కారులో వెళ్దాం" అన్న సుధారెడ్డి

ఇటీవల పోలింగ్ రోజున పులివర్తి నాని భార్య సుధారెడ్డి, చెవిరెడ్డి మధ్య జరిగిన సంభాషణకు సంబంధించిన వీడియో వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఘర్షణలు జరగకుండా ఉండేందుకు "అన్నా.. ఇద్దరం ఒకే కారులో వెళ్దాం" అని సుధారెడ్డి ప్రతిపాదించడం, దానికి చెవిరెడ్డి మౌనంగా ఉండిపోవడం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైంది.ఇది మరోసారి చర్చకు ఈ నేపథ్యంలోని పరిణామాల తర్వాత, ఇప్పుడు ఓట్ల లెక్కింపు కోసం ఇరు కుటుంబాలు ఒకే కేంద్రంలో ఉండటంతో స్థానికంగా ఇది మరోసారి చర్చజీకు దారి తీసింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్ఠ భద్రతను ఏర్పాటు చేసి, పరిస్థితిని సమీక్షిస్తున్నారు

కొడంగల్ లో రెండో రోజు(08-11-2026) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన వివరాలు...

ఉదయం 9.45 నుంచి 10.45 గంటల వరకు హకీంపేటలో స్వయం సహాయక మహిళా బృందాలతో ఇంటరాక్షన్.
ఉదయం 10.45 గంటలకు హకీంపేటలో జెడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాల ప్రారంభోత్సవం.
ఉదయం 11.00 గంటలకు హకీంపేటలో పి.హెచ్.సి ప్రారంభోత్సవం.
ఉదయం 11.30 గంటలకు బొమ్రాస్‌పేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రారంభోత్సవం.
ఉదయం 11.45 గంటలకు బొమ్రాస్‌పేటలోని పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవం.
మధ్యాహ్నం 12.45 గంటలకు కోడంగల్‌లో పోలీస్ స్టేషన్ ఉ సర్కిల్ ఆఫీస్ ప్రారంభోత్సవం
మధ్యాహ్నం 1.15 గంటలకు దుద్యాల్‌లో పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవం.
మధ్యాహ్నం 1.45 గంటలకు దుద్యాల్‌లో సమీకృత మండల కార్యాలయ భవనం ప్రారంభోత్సవం
మధ్యాహ్నం 2.10 గంటలకు కోస్గిలో సైన్స్ మ్యూజియం ప్రారంభోత్సవం
మధ్యాహ్నం 3.00 గంటలకు దౌలతాబాద్ మండలం బాలంపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (నూజ) ప్రారంభోత్సవం
సాయంత్రం 4 గంటలకు దౌలతాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రారంభోత్సవం.

ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వార మంజూరైన 31,59,000/- ఆర్థిక సహాయాన్ని
130 మంది బాధిత కుటుంబాలకు అందచేసిన ఆరెకపూడి గాంధీ

రంగారెడ్డి జిల్లా బ్యూరో, నవంబర్ 07 (జర్నలిస్ట్ డైరీ) :
శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలువురు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 31,59,000/- ముప్పై ఒక లక్ష యాభై తొమ్మిది వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబందించిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల ను 130 మంది బాధిత కుటుంబాలకు తాజా మాజీ కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాస రావు, ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి అందచేసిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 31,59,000/- ముప్పై ఒక లక్ష యాభై తొమ్మిది వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబందించిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల ను 130 మంది కి అందచేయడం చాలా సంతోషంగా ఉంది అని తెలియచేశారు ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని, ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పునరుద్ఘాటించారు . అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను



అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని ఈ సందర్భంగా తెలియచేశారు.అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థికంగా అండగా నిలుస్తుందని తెలియచేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని తెలియచేశారు.

ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి కి పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధిత కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారబోయిన రాజు యాదవ్ , కోనేరు ప్రసాద్, మరేళ్ళ శ్రీనివాస్, పోతుల రాజేందర్, ఎండి ఇబ్రహీం, యెల్లం నాయుడు , కావూరి అనిల్, మంజుల, లక్ష్మీ అఫ్రఖ్ , సల్లవుద్దిన్, యాసిన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

షాద్‌నగర్‌లో ఇంటి దొంగతనం
కేసును ఛేదించిన పోలీసులు

-తాళం వేసిన ఇంట్లో చోరీ..
నిందితుడి అరెస్ట్..
-బంగారు ఆభరణాలు స్వాధీనం
-షాద్‌నగర్ సిఐ సీతారాం
మీడియాకు వెల్లడి

రంగారెడ్డి జిల్లా బ్యూరో, నవంబర్ 07 (జర్నలిస్ట్ డైరీ) :
రాత్రి వేళ తాళం వేసి ఉన్న ఇంటిని లక్ష్యంగా చేసుకుని బంగారు, వెండి ఆభరణాలు దొంగిలించిన నిందితుడిని షాద్‌నగర్ పోలీసులు అరెస్టు చేశారు. సాంకేతిక ఆధారాలతో కేసును ఛేదించి, నిందితుడి నుంచి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు షాద్‌నగర్ సిఐ సీతారాం మీడియాకు వెల్లడించారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఈశ్వర్ కాలనీకి చెందిన రమేష్ కుటుంబ సభ్యులతో కలిసి అనారోగ్యంతో ఉన్న తన మేనమామను హైదరాబాద్‌లోని ఆసుపత్రికి తీసుకెళ్లాడు. ఈ



క్రమంలో ఇంటికి తాళం వేసి వెళ్లగా, అక్టోబర్ 2న తిరిగి వచ్చి చూడగా ఇంటి తాళం పగలగొట్టి ఉండటంతో పాటు బీరువాలోని బంగారు, వెండి ఆభరణాలు చోరీకి గురైనట్లు గుర్తించాడు. దీంతో షాద్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.దర్యాప్తులో భాగంగా సాంకేతిక ఆధారాలతో నిందితుడిని గుర్తించిన పోలీసులు నవంబర్ 7న జగానాథ ప్రభు (32)ను అరెస్టు చేశారు. నిందితుడు ఇంటి ప్రహరీ దూకి లోపలికి ప్రవేశించి, ఇనుప రాడ్డుతో తాళాలు, బీరువా పగలగొట్టి ఆభరణాలు దొంగిలించినట్లు విచారణలో అంగీకరించాడని పోలీసులు తెలిపారు. అతడి వద్ద నుంచి బంగారు చెవి కమ్మలు, గొలుసులు, నల్లపూసల దండ, బ్రేస్‌లెట్ తదితర ఆభరణాలను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు.పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి, డీసీపీ శిరీష రాఘవేంద్ర, ఏసీపీ లక్ష్మీనారాయణ పర్యవేక్షణలో షాద్‌నగర్ ఇన్‌స్పెక్టర్ సీతారాం, క్రైమ్ డీఎస్ఐ శివరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ రవీందర్, కానిస్టేబుల్ మోహన్ కేసు ఛేదనలో కీలకంగా వ్యవహరించారు. సిబ్బందికి ఉన్నతాధికారుల ద్వారా తగిన బహుమతులు అందించనున్నట్లు పోలీసులు తెలిపారు.

వైసీపీ నేత బొత్స కుటుంబానికి షాక్...
జడ్పీటీసీ బరిలో బొత్స కుమార్తె అనూష పరాజయం

-బొండపల్లి జడ్పీటీసీగా తెదేపా అభ్యర్థి పాశల నీరజ విజయం
-బొత్స కుమార్తె అనూషపై 5,136 ఓట్ల మెజార్టీ
-జడ్పీ చైర్‌పర్సన్ రేసులో ఉన్న అనూషకు పరాజయం
-బొత్స కుటుంబం నుంచి నలుగురు పోటీకి ప్రయత్నం
-తెర్లాంలో కూటమి తరఫున బొత్స మేనల్లుడి కుమార్తె సిరి సహస్ర విజయం

విజయనగరం,జిల్లా బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :
రాష్ట్రంలో జరిగిన పరిషత్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయ పరంపర కొనసాగుతోంది. విజయనగరం జిల్లాలోని బొండపల్లి జడ్పీటీసీ స్థానంలో టీడీపీ అభ్యర్థి పాశల నీరజ విజయం సాధించారు. ఇక్కడ వైసీపీ తరఫున పోటీ చేసిన శాసనమండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ కుమార్తె అనూష ఓటమి పాలయ్యారు. నీరజ.. అనూషపై 5,136 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. దీంతో బొండపల్లిలో కూటమి శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నాయి. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ రేసులో ఉన్న అనూష పరాజయం వైసీపీ శ్రేణులకు నిరాశ కలిగించింది.

జడ్పీటీసీ స్థానాలకు బొత్స కుటుంబం నుంచి పోటీ చేయాలని నలుగురు

ప్రయత్నంమరోవైపు బొత్స కుటుంబం నుంచి నలుగురు జడ్పీటీసీ స్థానాలకు పోటీ చేయాలని ప్రయత్నించడం ఈ ఎన్నికల్లో ఆసక్తికరంగా మారింది.



పూసపాటిరేగ జడ్పీటీసీ స్థానానికి బొత్స సోదరుడి కుమారుడు చైతన్య నామినేషన్ దాఖలు చేయగా.. అది తిరస్కరణకు గురైంది. బొండపల్లి నుంచి కుమార్తె అనూష, గరివిడి నుంచి కోడలు బొత్స పూజిత, గుర్ల మండలం నుంచి సోదరి సంగంరెడ్డి వెంకటలక్ష్మి బరిలోకి దిగారు.

తెర్లాం జడ్పీటీసీ స్థానం నుంచిబొత్స మేనల్లుడు మజ్జి చిన్న శ్రీను కుమార్తె సిరి సహస్ర విజయం

అయితే స్థానిక ఎన్నికలకు ముందు తెదేపాలో చేరిన బొత్స మేనల్లుడు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కుమార్తె సిరి సహస్ర తెర్లాం జడ్పీటీసీ స్థానం నుంచి విజయం సాధించారు. దీంతో ఒకే కుటుంబానికి చెందిన పలువురు అభ్యర్థుల పోటీ, వారి గెలుపోటములు విజయనగరం జిల్లా రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి.

బొండపల్లిలో పాశల నీరజ విజయం వెనుక మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అనుసరించిన ఎన్నికల వ్యూహం కీలకంగా మారిందని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహించడం, నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకోవడం, ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలవడంపై ఆయన ప్రత్యేక దృష్టి సారించినట్లు పేర్కొంటున్నాయి. భారీ సభలు, ఆర్భాటపు ప్రచారాల కంటే ప్రజలతో నేరుగా మమేకమవడమే నీరజ విజయానికి దోహదపడిందని తెదేపా నేతలు విశ్లేషిస్తున్నారు

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

సిద్ధాపూర్ డంపింగ్ యార్డు రద్దు చేయాలని మంత్రి పొంగులేటికి వినతి పత్రం అందజేసిన జేపసి కన్వీనర్ పినపాక ప్రభాకర్

సిద్ధాపూర్‌లో డంపింగ్ యార్డు ఏర్పాటు చేయబోమని తేల్చి చెప్పిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



రంగారెడ్డి జిల్లా బ్యూరో, నవంబర్ 07 (జర్నలిస్ట్ డైరీ) :
రంగారెడ్డి జిల్లా నందిగామ మండల కేంద్రంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల కోసం వచ్చిన రాష్ట్ర రెవిన్యూ మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విచ్చేసిన సందర్భంగా, సిద్ధాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాట జాయింట్ యాక్షన్ కమిటీ (ూణఎూ జూూజ) కన్వీనర్ పినపాక ప్రభాకర్ ఆధ్వర్యంలో డంపింగ్ యార్డు రద్దు చేయాలని వినతి పత్రం అందజేశారు. అనంతరం జరిగిన పబ్లిక్ మీటింగ్ లో మంత్రి మాట్లాడుతూ.... సిద్ధాపూర్ డంపింగ్ యార్డు అంశంపై మంత్రి కీలక ప్రకటన చేశారు. సిద్ధాపూర్‌లో డంపింగ్ యార్డు ఏర్పాటు చేయవద్దని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యమంత్రి, తన దృష్టికి నేరుగా తీసుకువచ్చి కోరారని గుర్తుచేశారు. స్థానిక ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులను వివరించి, ప్రజల ప్రయోజనాల దృష్ట్యా డంపింగ్ యార్డు ఏర్పాటును నిలిపివేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారని తెలిపారు. ఎమ్మెల్యే అభ్యర్థనను, ప్రజల ఆందోళనలను పరిగణనలోకి తీసుకున్నామని, సిద్ధాపూర్‌లో డంపింగ్ యార్డు ఏర్పాటు చేయబోమని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శేఖర్ రెడ్డి, అంబటి ప్రభాకర్, జేఏసి నాయకులు పశువుల ప్రశాంత్, ఆఖరు నాయక్ , గూని మహేష్, రాజేందర్ రెడ్డి, నగేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ఎమ్మెల్సీ అప్పిరెడ్డిపై అక్రమ కేసు పెట్టారు
ఇది దుర్మార్గం..అంబటి రాంబాబు

-బ్యాలెట్ బాక్స్ మాయం చేయడాన్ని అడ్డుకున్నందుకే ఈ చర్యలన్న వైసీపీ నేత అంబటి

-న్యాయం కోసం ధర్నా చేస్తుంటే లాఠీచార్జ్ చేశారని విమర్శ

-టీడీపీ నేతలు, అధికారులు, పోలీసులు కలిసిపోయారని ఆరోపణ

-గుంటూరు జిల్లాలో వేడెక్కిన రాజకీయ వాతావరణం



గుంటూరు,అమరావతి, ఏపీ బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :
వైసీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డిపై అక్రమ కేసు నమోదు చేయడం దుర్మార్గమైన చర్య అని మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. టీడీపీ నేతలు, అధికారులు కుమ్మక్కై ఈ చర్యకు పాల్పడ్డారని ఆరోపించారు. గుంటూరులో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.
బ్యాలెట్ బాక్స్‌ను అధికారులు మాయం చేయాలని చూస్తే.. వైసీపీ శ్రేణులు అడ్డుకున్నాయి
వెంగళాయపాలెంకు చెందిన బ్యాలెట్ బాక్స్‌ను అధికారులు మాయం చేయాలని చూశారని, దీనిని వైసీపీ శ్రేణులు అడ్డుకున్నాయని అంబటి తెలిపారు. న్యాయం కోసం శాంతియుతంగా ధర్నా చేస్తున్న అప్పిరెడ్డితో పాటు ఇతర నేతలపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం దారుణమన్నారు. "దోపిడీ చేస్తున్న వారికి రక్షణ కల్పిస్తూ, దానిని అడ్డుకున్న వారికి శిక్ష వేస్తారా? రక్షించాల్సిన పోలీసులే భక్షిస్తుంటే ఏం చేయాలి?" అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.
అప్పిరెడ్డిపై కక్ష సాధింపు చర్యలు
టీడీపీ నేతలు అప్పిరెడ్డిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని, అన్యాయాలను అడ్డుకుంటే కేసులు పెడుతున్నారని ధ్వజమెత్తారు. పోలీసుల రక్షణలోనే టీడీపీ నేతలు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని, రాష్ట్రంలో ప్రజలే ఆయుధాలు పట్టుకోవాల్సిన పరిస్థితి వస్తోందని హెచ్చరించారు. అప్పిరెడ్డి అక్రమ అరెస్ట్‌ను ప్రజాస్వామ్యవాదులందరూ ఖండించాలని పిలుపునిచ్చారు.బ్యాలెట్ బాక్స్‌ను దొంగిలించాలని చూసిన పోలింగ్ అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలిమరోవైపు, బ్యాలెట్ బాక్స్‌ను దొంగిలించాలని చూసిన పోలింగ్ అధికారిని (పీవో) వెంటనే సస్పెండ్ చేయాలని ఎమ్మెల్సీ అప్పిరెడ్డి డిమాండ్ చేశారు. ఏలేశ్వరంలో సైకిల్ గుర్తుపై గుద్దిన బ్యాలెట్లను అధికారులే కలిపేశారని ఆయన ఆరోపించారు. ఈ ఘటనలతో గుంటూరు జిల్లాలో రాజకీయ వాతావరణం వేడెక్కింది.

ఓట్ల లెక్కింపునకు ముందే విషాదం..
జనసేన ఎంపీటీసీ అభ్యర్థి దివ్య మృతి

-తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మండలంలో విషాదం

-అనారోగ్యంతో నిన్న కన్ను మూసిన దివ్య

-జనసేనలో క్రియాశీలంగా పని చేస్తున్న దివ్య, ఆమె భర్త శ్రీనివాస్



రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :
తూర్పుగోదావరి జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. స్థానిక సంస్థల ఎన్నికల ఓట్ల లెక్కింపు నకు ఒకరోజు ముందు జనసేన పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి అనారోగ్యంతో కన్నుమూశారు. దేవరపల్లి మండలం ధుమంతునిగూడేనికి చెందిన గారపాటి దివ్య (26) శుక్రవారం రాజమండ్రిలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు.
ధుమంతునిగూడెం ఎంపీటీసీ స్థానం నుంచి జనసేన తరఫున దివ్య పోటీ వివరాల్లోకి వెళితే, ధుమంతుని గూడెం ఎంపీటీసీ స్థానం నుంచి జనసేన తరఫున దివ్య పోటీ చేశారు. గురువారం పోలింగ్ ముగిసిన తర్వాత ఆమె అస్వస్థతకు గురయ్యారు. గ్యాస్ట్రిక్ సమస్య తలెత్తడంతో కుటుంబ సభ్యులు ఆమెను చికిత్స నిమిత్తం రాజమండ్రిలోని ఆసుపత్రికి తరలించారు. చికిత్స అనంతరం రాత్రికి ఆమెను ఇంటికి తీసుకువచ్చారు. అయితే, శుక్రవారం ఉదయం ఆమె ఆరోగ్యం మళ్లీ విషమించడంతో తిరిగి అదే ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆమె తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. దివ్య, ఆమె భర్త శ్రీనివాస్ జనసేనలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. దివ్యకు నాలుగు నెలల బాబుతో పాటు మరో కుమారుడు కూడా ఉన్నాడు. ఈరోజు ఓట్ల లెక్కింపు జరుగుతున్న తరుణంలో దివ్య హఠాన్మరణంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి

అనంతపురం కౌంటింగ్ కేంద్రం వద్ద ఉద్రిక్తత.. పోలీసుల లాఠీఛార్జ్

-కౌంటింగ్ ఏజెంట్ల విషయంలో రాజుకున్న వివాదం
-తోపుదుర్తి సోదరులపై ఎస్పీకి పరిటాల సునీత ఫిర్యాదు
-ఇరువర్గాల మధ్య ఘర్షణ.. లాఠీచార్జి చేసిన పోలీసులు



అనంతపురం జిల్లా బ్యూరో జర్నలిస్ట్ డైరీ :
అనంతపురం జిల్లాలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఉద్రిక్తంగా మారింది. కౌంటింగ్ ఏజెంట్ల విషయంలో నెలకొన్న వివాదం ఘర్షణకు దారి తీయడంతో పోలీసులు లాఠీచార్జ్ చేసి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. కౌంటింగ్ కేంద్రం వద్ద పోలీసులు హైఅలర్ట్ ప్రకటించారు.
ఇరువర్గాల మద్దతుదారులు వాగ్వాదానికి దిగి, పరస్పరం దాడులు
వివరాల్లోకి వెళ్తే, ఆత్మకూరు జడ్పీటీసీ ఓట్ల లెక్కింపులో భాగంగా వైసీపీ మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి సోదరులైన రాజశేఖర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, నయనతరెడ్డి కౌంటింగ్ ఏజెంట్లుగా వ్యవహరించడం వివాదానికి కారణమైంది. వారు కౌంటింగ్ హాల్‌లో ఉంటే రెచ్చగొట్టే చర్యలకు పాల్పడే అవకాశం ఉందని టీడీపీ ఎమ్మెల్యే పరిటాల సునీత ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని ఆమె జిల్లా ఎస్పీ జగదీశ్ దృష్టికి తీసుకెళ్లారు.దీంతో అప్రమత్తమైన పోలీసులు సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నించారు. అయితే, ఈ క్రమంలో ఇరువర్గాల మద్దతుదారులు వాగ్వాదానికి దిగి, పరస్పరం దాడులు చేసుకున్నారు. పరిస్థితి చేయిదాటిపోతుండటంతో పోలీసులు వెంటనే లాఠీచార్జి చేసి, గుంపును చెదరగొట్టారు. ప్రస్తుతం కౌంటింగ్ కేంద్రం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు

హిందూపురం కౌంటింగ్
కేంద్రం వద్ద ఉద్రిక్తత

-కౌంటింగ్ కేంద్రంలోకి బాలకృష్ణ పీఏ వెళ్లారంటూ వైసీపీ ఆరోపణ
-గేట్లు దూకి లోపలికి వెళ్లేందుకు యత్నించిన వైసీపీ కార్యకర్తలు
-ఆందోళనకారులను పోలీసులు అడ్డుకోవడంతో తోపులాట



హిందూపురం, జర్నలిస్ట్ డైరీ :
ఏపీలో పరిషత్ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా హిందూపురంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రం వద్ద వైసీపీ శ్రేణులు ఆందోళనకు దిగాయి. దీంతో అక్కడ పోలీసులు, వైసీపీ కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది.
వివరాల్లోకి వెళితే, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పీఏ శ్రీనివాసరావు నిబంధనలకు విరుద్ధంగా కౌంటింగ్ కేంద్రంలోకి ప్రవేశించారని వైసీపీ నేతలు ఆరోపించారు. దీనికి నిరసనగా వైసీపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకుని ఆందోళన చేపట్టారు.కొందరు కార్యకర్తలు గేట్లు దూకి కౌంటింగ్ కేంద్రంలోకి వెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో వారిని అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించారు. దీంతో ఆందోళనకారులకు, పోలీసులకు మధ్య వాగ్వాదం, తోపులాట చోటు చేసుకుంది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు రంగప్రవేశం చేసి ఆందోళన చేస్తున్న వైసీపీ నాయకులను, కార్యకర్తలను చెదరగొట్టి పరిస్థితిని అదుపు లోకి తెచ్చారు. ఈ ఘటనతో కౌంటింగ్ కేంద్రం వద్ద కాసేపు గందరగోళం నెలకొంది

మంచిర్యాలజిల్లాలో టపాకాయల దుకాణాల్లో నిబంధనలు గాలికి? లైసెన్స్ ఉందా? భద్రత ఎక్కడ?





ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో నవంబర్ 07:
దీపావళి పండుగ వేళ మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా టపాకాయల దుకాణాలు వెలిశాయి. అయితే వీటిలో ఎన్ని దుకాణాలకు సరైన అనుమతులు ఉన్నాయి? భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నారా? అనేది ఇప్పుడు ప్రశ్నగా మారింది.పేలుడు పదార్థాల చట్టం – 1884 ప్రకారం ప్రతి వ్యాపారి జిల్లా అధికారుల నుంచి తాత్కాలిక లైసెన్స్ (Form LE-5), అగ్నిమాపక శాఖ చీఫ్, పోలీస్ చీఫ్ తప్పనిసరిగా పొందాలి. లైసెన్స్ లేకుండా అమ్మితే దుకాణాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేయాలని నిబంధనలు చెబుతున్నాయి.

భద్రతే ప్రధానం:
నిబంధనల ప్రకారం ప్రతి దుకాణంలో రెండు ఫైర్ ఎక్టింగ్విషర్లు, రెండు ఇసుక బకెట్లు, నీటి డ్రమ్ములు ఉండాలి. దుకాణానికి దుకాణానికి మధ్య కనీసం 3 మీటర్ల దూరం ఉండాలి. ఎదురెదురుగా దుకాణాలు పెట్టకూడదు. స్కూళ్లు, ఆసుపత్రులు, గుడులకు 50 మీటర్ల దూరంలో ఉండాలి.
దుకాణాల్లో పొగ తాగడం, అగ్గిపుల్లలు, లైటర్లు వాడటం, వంట చేయడం పూర్తిగా నిషేధం. 18 ఏళ్ల లోపు పిల్లలకు టపాసులు విక్రయించకూడదు. రాత్రి 10 గంటల తర్వాత దుకాణాలు మూసేయాలి.
గ్రీన్ క్రాకర్స్ మాత్రమే:
ప్రస్తుతం కేవలం గ్రీన్ క్రాకర్స్ మాత్రమే అమ్మాలి. ప్రతి బాక్స్ పై ూ= కోడ్ ఉండాలి. చైనా టపాసులు, లడీ టపాసులు అమ్మితే చట్టపరమైన చర్యలు తప్పవనీ సంబంధిత అధికారులు అంటున్నారు
ప్రజలు ఏం చేయాలి?లైసెన్స్ లేని దుకాణాల్లో టపాసులు కొనవద్దని, అనుమానం వస్తే 112 కు ఫోన్ చేయాలని అధికారులు సూచిస్తున్నారు. పండుగ సంతోషంగా జరుపుకోవాలంటే భద్రత తప్పనిసరి. అంతే కదా మరి

దర్శి, పొదిలి జడ్పీటీసీ స్థానాల్లో జనసేన అభ్యర్థుల విజయం

-దర్శిలో వరికూటి లక్ష్మీ తాయారు భారీ విజయం
-పొదిలిలో మద్దుల శ్రీనివాసులు ఘన విజయం





ఒంగోలు,
మార్కాపురం, జర్నలిస్ట్ డైరీ:

మార్కాపురం, ప్రకాశం జిల్లాల్లో జరిగిన జడ్పీటీసీ ఎన్నికల ఫలితాల్లో పలుచోట్లజనసేన పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు. ప్రకాశం జిల్లా దర్శి జడ్పీటీసీ స్థానంలో జనసేన అభ్యర్థి వరికూటి లక్ష్మీ తాయారు 21,401 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించారు.

పొదిలి మండల జడ్పీటీసీగా మద్దుల శ్రీనివాసులు ఘన విజయం

అదేవిధంగా నూతన మార్కాపురం జిల్లాలోని పొదిలి మండల జడ్పీటీసీ స్థానంలో కూటమి తరఫున జనసేన పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన మద్దుల శ్రీనివాసులు ఘన విజయం సాధించారు. పొదిలి మండలంలో మొత్తం 17,668 ఓట్లు పోలవగా, మద్దుల శ్రీనివాసులుకు 15,297 ఓట్లు లభించాయి. దీంతో ఆయన 13,481 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు.దర్శి, పొదిలి జడ్పీటీసీ స్థానాల్లో జనసేన అభ్యర్థులు సాధించిన విజయాలతో ఆయా ప్రాంతాల్లో కూటమి పార్టీ శ్రేణుల్లో ఆనందం నెలకొంది.

ఏపీ పరిషత్ ఎన్నికల ఫలితాల్లో దూసుకుపోతున్న కూటమి..

-ఏపీలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపు
-ప్రారంభం నుంచి కూటమి అభ్యర్థుల స్పష్టమైన ఆధిక్యం
-ఏకపక్షంగా మారుతున్న ఫలితాలు

అమరావతి, ఏపీ బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :

ఆంధ్రప్రదేశ్‌లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొనసాగుతోంది. శనివారం ఉదయం 8 గంటలకు రాష్ట్ర వ్యాప్తంగా కౌంటింగ్ ప్రారంభమైంది. ఫలితాల సరళిని గమనిస్తే.. తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి స్పష్టమైన ఆధిక్యంతో దూసుకు పోతోంది. అధికార కూటమికి వైసీపీ ఏమాత్రం పోటీ ఇవ్వలేక పోయింది. ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ మొదలైనప్పటి నుంచి దాదాపు అన్ని జిల్లాల్లోనూ కూటమి అభ్యర్థులే ఆధిక్యం ప్రదర్శిస్తున్నారు. ఇప్పటి వరకు వెలువడిన ఫలితాల ప్రకారం అత్యధిక ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలను కూటమి పార్టీలే కైవసం చేసుకున్నాయి

ప్రజల మధ్యకు వెళ్లి సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే బాలు నాయక్

-పీఏ పల్లి మండలంలో అభివృద్ధి పనులకు శ్రీకారం..
-మహిళా సమాఖ్య భవనాల ప్రారంభం గ్రామపంచాయతీ భవనాలకు భూమిపూజ..

దేవరకొండ, నవంబర్07 జర్నలిస్ట్ డైరీ:

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ శనివారం పీఏ పల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో మహిళా సమాఖ్య భవనాలను ప్రారంభించడంతో పాటు నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణాలకు భూమిపూజ చేసి శంకుస్థాపనలు నిర్వహించారు. గ్రామాల్లో ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడారు. మండలంలోని అంగడిపేట గ్రామంలో మహిళా సమాఖ్య భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం రాంపురం గ్రామంలోని నేనావత్ తండాలో మహిళా సమాఖ్య భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారి భూ సమస్యలను తెలుసుకున్నారు. రైతుల సమస్యలను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పిల్లిగుండ్ల తండా గ్రామంలో ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకునే దిశగా డ్రైనేజీ కాలువల నిర్మాణం కోసం రూ.13 లక్షల నిధుల విషయమై జిల్లా కలెక్టర్‌తో ప్రజల సమక్షంలోనే ఫోన్ ద్వారా మాట్లాడారు. పనులు త్వరగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామంలోని ఇతర సమస్యలను కూడా అడిగి తెలుసుకున్నారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులతో మాట్లాడారు.

అనంతరం మాదారిగూడెం గ్రామంలో మహిళా సమాఖ్య భవనాన్ని ప్రారంభించి, నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. అదే గ్రామ ప్రజలు రంగారెడ్డి గూడెం గేటు వద్ద ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆగడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, ప్రజల సమక్షంలోనే ఆర్టీసీ డీఎంతో ఫోన్‌లో మాట్లాడారు. ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని బస్సు ఆగేలా సమస్యను పరిష్కరించాలని కోరగా, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని డీఎం హామీ ఇచ్చారు.అనంతరం పిల్లిగుండ్ల తండాలో మహిళా సమాఖ్య భవనాన్ని ప్రారంభించి, నూతనంగా నిర్మించనున్న గ్రామపంచాయతీ భవనానికి భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, మహిళల ఆర్థిక సాధికారత, రైతుల సమస్యల పరిష్కారం, పేదలకు సంక్షేమ పథకాలు అందించడం ప్రభుత్వ ప్రాధాన్యతలని తెలిపారు. ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చే సమస్యలను అధికారుల సమన్వయంతో పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నేర్మటి సతీష్ రెడ్డి, ఏవీ రెడ్డి, కుక్కల గోవర్ధన్ రెడ్డి, వీరబోయిన ఎల్లయ్య యాదవ్, మద్దిమడుగు రామస్వామి, తేరా సత్యం రెడ్డి, వంగాల ప్రతాపరెడ్డి, పాల్వాయి వెంకట్ రెడ్డి, బోడ్య నాయక్, తూటిపల్లి నగేష్, మావిల్ల లక్ష్మీనారాయణ, రామావత్ చిరంజీవి, నేనావత్ అనిత లక్ష్మణ్, ఇస్లావత్ బుజ్జి నాగు నాయక్, రాగం అంజయ్య, రామావత్ నారాయణ, మండలం సర్పంచులు, ఉపసర్పంచులు, సంబంధిత అధికారులు, తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

పరిషత్ ఎన్నికల్లో ఆసక్తికర ఘటనలు... జగన్ మేనత్త ఊరిలో టీడీపీ.. తోడికోడళ్ల పోరులో జనసేన పైచేయి!

-తమ్మినపట్నంలో ఒక్క ఓటు తేడాతో అరుణ విజయం
-చంద్రవరంలో మూడు ఓట్ల ఆధిక్యంతో టీడీపీ గెలుపు
-పాచిపెంటలో తండ్రి, కుమార్తెకు విజయం
-పెదమల్లంలో తోడికోడళ్ల పోరులో జనసేన అభ్యర్థి గెలుపు
-పోస్టల్ బ్యాలెట్లలో భారీగా చెల్లని ఓట్లు



అమరావతి, ఏపీ బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :

ఏపీ పరిషత్ ఎన్నికల ఓట్ల లెక్కింపులో పలు ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకున్నాయి. కొన్ని చోట్ల స్వల్ప ఓట్ల తేడాతో అభ్యర్థులు గెలుపొందగా.. మరికొన్ని చోట్ల కుటుంబ సభ్యుల మధ్యే రాజకీయ పోరు సాగింది. ఒకచోట తండ్రి, కుమార్తె విజయం సాధించగా.. మరోచోట తోడికోడళ్ల మధ్య జరిగిన పోటీలో కూటమి అభ్యర్థి గెలిచారు.

జగన్ మేనత్త విమలమ్మ స్వగ్రామంలో టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థి విజయం

ఎన్టీఆర్ జిల్లా గణపవరంలో 20 ఏళ్ల తర్వాత టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థి విజయం సాధించారు. ఈ గ్రామం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సోదరి, జగన్ మేనత్త విమలమ్మ స్వగ్రామం కావడం గమనార్హం.

నెల్లూరు జిల్లాలో...

నెల్లూరు జిల్లా చిల్లకూరు మండలం తమ్మినపట్నంలో టీడీపీ అభ్యర్థి అరుణ రీకౌంటింగ్ తర్వాత ఒక్క ఓటు తేడాతో గెలుపొందారు. తొలుత ఆరు ఓట్ల తేడా రావడంతో అధికారులు మళ్లీ లెక్కింపు చేపట్టారు. ఫలితం వెలువడిన తర్వాత వైకాపా అభ్యర్థి కౌంటింగ్ కేంద్రం వద్ద బైఠాయించి న్యాయం చేయాలని ఆందోళనకు దిగారు.

తూర్పుగోదావరి జిల్లాలో

తూర్పుగోదావరి జిల్లా చాగల్లు మండలం చంద్రవరం ఎంపీటీసీ స్థానంలో టీడీపీ అభ్యర్థి కాట్రూ శ్రీనివాసరావు కేవలం మూడు ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు.పార్వతీపురం మన్యం జిల్లాలో

పార్వతీపురం మన్యం జిల్లా పాచిపెంట మండలం మాతుమూరు, పాంచాలి ఎంపీటీసీ స్థానాల్లో టీడీపీ అభ్యర్థులుగా పోటీ చేసిన తండ్రి జి.యుగంధర్, కుమార్తె కావ్య గెలుపొందారు.

ఆచంట మండలం పెదమల్లంలో

పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట మండలం పెదమల్లంలో తోడికోడళ్ల మధ్య జరిగిన పోరులో జనసేన అభ్యర్థి బోడపాటి మంగదేవి 18 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.

అనకాపల్లి జిల్లాలో

అనకాపల్లి జిల్లా నక్కపల్లి 1, 2 ఎంపీటీసీ స్థానాల్లో వైకాపా అభ్యర్థులు తుమ్మ కల్పన, గొడుగుల బంగార్రాజు గెలుపొందారు. నక్కపల్లి-2 పరిధి లోనే హోంమంత్రి అనిత నివాసం ఉండటంగమనార్హం.

పల్నాడు జిల్లాలో బ్యాలెట్ బాక్సులో ఓట్లతో పాటు కరపత్రాలు

పల్నాడు జిల్లా నరసరావుపేట లోని ఏఎం రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఓట్ల లెక్కింపు సందర్భంగా బ్యాలెట్ బాక్సులో ఓట్లతో పాటు కరపత్రాలు బయటపడ్డాయి. సత్తెనపల్లి మండలం కంకణాలపల్లి జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల బ్యాలెట్ బాక్సుల్లో ఈ కరపత్రాలను గుర్తించారు. గ్రామానికి వెళ్లే రహదారిలో రైల్వే గేటు వద్ద యూ ఆకారంలో అండర్‌పాస్ నిర్మించవద్దని, ప్రధాన రహదారికి అనుసంధానంగా బ్రిడ్జి నిర్మించాలని గ్రామస్థులు వాటిలో విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ స్పందించాలని కోరారు.

పోస్టల్ బ్యాలెట్లలో భారీగాచెల్లని ఓట్లు

తిరుపతి రూరల్ జడ్పీటీసీ స్థానంలో వైకాపా అభ్యర్థి చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి, టీడీపీ అభ్యర్థి ధనలక్ష్మి తరఫున వారి కుటుంబ సభ్యులు కౌంటింగ్ కేంద్రానికి వచ్చి లెక్కింపును పరిశీలించారు. మరోవైపు పోస్టల్ బ్యాలెట్లలో చెల్లని ఓట్లు భారీగా నమోదయ్యాయి. అల్లూరి జిల్లా అనంతగిరిలో 137 పోస్టల్ ఓట్లకు 91 చెల్లనివిగా తేలాయి

ఒడిశా నుంచి ముంబైకి గంజాయి సరఫరా.. మధ్యలోనే పోలీసుల వల!





60 కిలోల గంజాయి స్వాధీనం.. ఇద్దరు అంతర్రాష్ట్ర నిందితుల అరెస్ట్
కిలో రూ.7 వేలకు కొనుగోలు.. రూ.15 వేలకు విక్రయించేందుకు కుట్ర
ఎల్బీనగర్ డీసీపీ డాక్టర్ బి. అనురాధ వెల్లడి

జర్నలిస్ట్ డైరీ --ఎల్బీనగర్:

అంతర్రాష్ట్ర గంజాయి రవాణా ముఠా గుట్టును ఎస్ఓటీ ఎల్బీనగర్ జోన్ పోలీసులు, పోచారం ఐటీ కారిడార్ పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో రట్టు చేశారు. ఒడిశా నుంచి గంజాయిని సేకరించి హైదరాబాద్ మీదుగా ముంబైకి తరలిస్తున్న ఇద్దరు నిందితులను అరెస్టు చేసి, వారి నుంచి సుమారు 60 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.30 లక్షలు ఉంటుందని ఎల్బీనగర్ డీసీపీ డాక్టర్ బి. అనురాధ తెలిపారు. శనివారం ఆమె మీడియా సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు.డీసీపీ తెలిపిన వివరాల ప్రకారం.. ఆర్థిక లాభం కోసం గంజాయి అక్రమ రవాణా, విక్రయాలకు పాల్పడుతున్న మహమ్మద్ అమీర్ (28), మహమ్మద్ ఇమ్రాన్ ఉద్దీన్ అలియాస్ ఇమ్రాన్ అలియాస్ జిద్ది (35) ఒడిశా నుంచి గంజాయిని సేకరించి ముంబైకి తరలించేందుకు ప్రయత్నించారు. నమ్మదగిన సమాచారం అందడంతో ఎస్ఓటీ ఎల్బీనగర్ జోన్ బృందం, పోచారం ఐటీ కారిడార్ పోలీసులు సంయుక్తంగా ఘట్‌కేసర్ మండలం అన్నోజిగూడ గ్రామ శివారులోని మసాలా కంపెనీ సమీపంలో వాహన తనిఖీలు చేపట్టారు.ఈ క్రమంలో శనివారం ఉదయం సుమారు 11.30 గంటలకు మారుతి సుజుకి ఎస్ఎక్స్4 కారును ఆపి తనిఖీ చేయగా, వెనుక సీటు వెనుక భాగంలో రహస్యంగా దాచిన 60 ప్యాకెట్లలో సుమారు 60 కిలోల గంజాయి బయటపడింది. దీంతో కారులో ఉన్న ఇద్దరు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గంజాయితో పాటు రవాణాకు ఉపయోగించిన కారును, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.విచారణలో నిందితులు ఒడిశాకు చెందిన పూర్ణచంద్ర మహాపాత్ర అలియాస్ హ్యాపీ అలియాస్ శివ అలియాస్ హరిహర వద్ద గంజాయిని కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. ముంబైలోని ధారావికి చెందిన యాస్మీన్ చాంద్ సయ్యద్ అలియాస్ చాంద్ భాయ్‌కు ఈ సరుకును చేరవేయాల్సి ఉన్నట్లు తెలిపారు. కిలో గంజాయిని సుమారు రూ.7 వేల చొప్పున కొనుగోలు చేసి, రూ.15 వేల చొప్పున విక్రయించాలని ప్రణాళిక రూపొందించినట్లు పోలీసుల విచారణలో తేలింది. గతంలోనూ సరఫరాదారు రెండుసార్లు వీరికి గంజాయి సరఫరా చేసినట్లు గుర్తించారు.అరెస్టయిన మహమ్మద్ అమీర్‌పై గతంలో ఎన్‌డీపీఎస్ చట్టం కింద ఐదు కేసులు నమోదయ్యాయి. ఛత్రీనాక, షా అలీ బండా పోలీస్ స్టేషన్ల పరిధిలో రెండుసార్లు పీడీ చట్టం కింద నిర్బంధ ఉత్తర్వులు కూడా జారీ అయ్యాయి. మరో నిందితుడు ఇమ్రాన్ ఉద్దీన్‌పై గతంలో నాలుగు కేసులు నమోదైనట్లు డీసీపీ వెల్లడించారు.

ఈ గంజాయి రవాణా వెనుక ఉన్న ఒడిశాకు చెందిన సరఫరాదారు పూర్ణచంద్ర మహాపాత్ర, ముంబైలో సరుకును స్వీకరించాల్సిన యాస్మీన్ చాంద్ సయ్యద్ ప్రస్తుతం పరారీలో ఉన్నారు. వారిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 613/2026గా ఎన్‌డీపీఎస్ చట్టంలోని సెక్షన్లు 8(సి), 20(బి)(అఐ)(సి), 29 కింద కేసు నమోదు చేశారు.

యువత, విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై ప్రత్యేక దృష్టి సారించాలని పోలీసులు సూచించారు. గంజాయి విక్రయాలు, అక్రమ రవాణా లేదా అనుమానాస్పద కార్యకలాపాలపై సమాచారం తెలిస్తే పోలీసులకు తెలియజేయాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు.మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి, ఐపీఎస్ ప్రత్యక్ష పర్యవేక్షణలో ఈ ఆపరేషన్ నిర్వహించినట్లు డిసిపి పేర్కొన్నారు. డీసీపీలు, అదనపు డీసీపీలు, ఏసీపీలు, ఎస్ఓటీ, పోచారం ఐటీ కారిడార్ పోలీసు అధికారుల సమన్వయంతో ఈ ముఠాను పట్టుకున్నట్లు వెల్లడించారు.

మేకపాటి సొంతూరిలో టీడీపీ జెండా..
పరిషత్ ఉపఎన్నికల్లో కూటమి హవా

-మేకపాటి కుటుంబానికి సొంత గ్రామమైన బ్రాహ్మణపల్లిలో ఎదురు దెబ్బ
-ఎన్టీఆర్ స్వగ్రామం నిమ్మకూరు లోనూ టీడీపీ అభ్యర్థి గెలుపు
-పరిషత్ ఉపఎన్నికల కౌంటింగ్‌లో అధిక స్థానాల్లో కూటమి ఆధిక్యం

అమరావతి, ఏపీ బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :

ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఉపఎన్నికల ఓట్ల లెక్కింపులో అధికార కూటమి ప్రభంజనం సృష్టిస్తోంది. ముఖ్యంగా, నెల్లూరు జిల్లాలో మేకపాటి కుటుంబానికి వారి సొంత గ్రామమైన బ్రాహ్మణపల్లిలో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇక్కడి ఎంపీటీసీ స్థానాన్ని తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కైవసం చేసుకుని సంచలనం సృష్టించారు. అత్యధిక మెజార్టీతో టీడీపీ అభ్యర్థి విజయం సాధించడం మేకపాటి కుటుంబానికి రాజకీయంగా పెద్ద షాక్‌గా మారింది.

కూటమి అభ్యర్థులు స్పష్టమైన ఆధిక్యం

రాష్ట్ర వ్యాప్తంగా చాలాచోట్ల టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులు స్పష్టమైన ఆధిక్యం ప్రదర్శిస్తున్నారు. ఉదయం బ్యాలెట్ బాక్సులను తెరిచి లెక్కింపు ప్రారంభించినప్పటి నుంచి కూటమి హవానే కొనసాగుతోంది. అనేక స్థానాల్లో ఇప్పటికే విజయం సాధించగా, మరికొన్ని చోట్ల ఆధిక్యంలో దూసుకెళు ..న్నారు. కృష్ణా జిల్లాలోని టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ స్వగ్రామం నిమ్మకూరులోనూ టీడీపీ జయభేరి మోగించింది. ఇక్కడ ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేసిన మాచర్ల కల్పన 560 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

నెల్లూరు జిల్లా ఫలితాలు టీడీపీ జోరు

నెల్లూరు జిల్లా ఫలితాలు కూడా టీడీపీకి ఉత్సాహాన్నిస్తున్నాయి. జిల్లాలోని 12 ఎంపీటీసీ స్థానాలకు గాను ఒకటి ఏకగ్రీవం కాగా, లెక్కింపు జరిగిన 11 స్థానాల్లో ఐదింటిని టీడీపీ కైవసం చేసుకుంది. మిగిలిన ఆరు స్థానాల్లోనూ టీడీపీ అభ్యర్థులే ఆధిక్యంలో కొనసాగుతున్నారు. నెల్లూరు రూరల్ జడ్పీటీసీ స్థానంలోనూ టీడీపీ అభ్యర్థి స్పష్టమైన ఆధిక్యాన్ని కనబరుస్తున్నారు. మొత్తంగా ఈ ఫలితాలు కూటమి శ్రేణుల్లో కొత్త జోష్ నింపుతున్నాయి

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

సీసీటీవీల పర్యవేక్షణలో కౌంటింగ్..ఎస్ఈసీ పునేఠా

-నాగార్జున యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన పునేఠా

-కౌంటింగ్ పారదర్శకంగా జరుగుతోందని వెల్లడి

-అన్ని పార్టీల ఏజెంట్లు సంతృప్తిని వ్యక్తం చేశారన్న ఎస్ఈసీ



గుంటూరు, ఏపీ బ్యూరో, జర్నలిస్ట్ డైరీ : ఆంధ్రప్రదేశ్‌లో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగుతోంది. సాయంత్రం 4 గంటల కల్లా తుది ఫలితాలు వెలువడే అవకాశం ఉందని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) అనిల్ చంద్ర పునేఠా తెలిపారు. గుంటూరులోని నాగార్జున యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని ఆయన సందర్శించి, ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, కౌంటింగ్ ప్రక్రియ పారదర్శకంగా జరుగుతోందని స్పష్టం చేశారు.సీసీటీవీ కెమెరాల ద్వారా నిఘా మొత్తం ప్రక్రియను సీసీటీవీ కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తున్నామని, ఏజెంట్ల సమక్షంలోనే బ్యాలెట్ బాక్సులను తెరిచామని వివరించారు. ఓట్ల లెక్కింపు చాలా బాగా జరుగుతోందని ఏజెంట్లు సంతృప్తి వ్యక్తం చేశారని ఆయన పేర్కొన్నారు. సీసీ కెమెరాల ఫుటేజ్‌ను 60 రోజుల పాటు భద్రపరుస్తామని, ఏవైనా కోర్టు కేసులు ఉంటే మరింత ఎక్కువ కాలం భద్రపరుస్తామని తెలిపారు.జిల్లా కలెక్టర్ నివేదిక ఇస్తేనే రీపోలింగ్ అంశాన్ని పరిశీలిస్తామన్న పునేఠాపల్నాడు జిల్లా కంకణాలపల్లి గ్రామస్థులు తమకు రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి వద్దని, ఫ్లై ఓవర్ వేయాలని కోరుతూ బ్యాలెట్ బాక్సులో కరపత్రాలు వేశారు. దీనిపై మీడియా అడిగిన ప్రశ్నకు బదులుగా... అది స్థానిక జిల్లా యంత్రాంగం పరిధి లోని అంశమని సమాధానమిచ్చారు. అలాగే, రిగ్గింగ్ జరిగిందని జిల్లా కలెక్టర్ నివేదిక ఇస్తేనే రీపోలింగ్ నిర్వహించే అంశాన్ని పరిశీలిస్తామని పునేఠా స్పష్టం చేశారు. పరిషత్ ఎన్నికల ప్రక్రియ ముగిసిన వెంటనే, త్వరలోనే రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలను కూడా నిర్వహిస్తామని ఈ సందర్భంగా వెల్లడించారు

ఘనంగా ఎస్‌జీఎఫ్ అండర్-14 వాలీబాల్ టోర్నమెంట్ ఎంపికలు

ట్రస్మా డివిజన్ సహకారంతో క్రీడా పోటీలు





ఆమనగల్లు, నవంబర్ 07 జర్నలిస్ట్ డైరీ: ఆమనగల్లు ట్రస్మా డివిజన్ సహకారంతో ఎస్‌జీఎఫ్ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) ఆధ్వర్యంలో అండర్-14 బాలబాలికల వాలీబాల్ టోర్నమెంట్‌తో ఎంపికల కార్యక్రమం శనివారం ఆమనగల్లు బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాతీయ ఓబీసీ మాజీ మెంబర్ తల్లోజు ఆచారి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆచారి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ముఖ్య అవసరమని, క్రీడలు విద్యార్థులకు మానసిక ఉల్లాసం తో పాటు చురుకుదనంతో ఉంటారని ఆచారి తెలియజేశారు. ఈ పోటీల్లో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించారు. మున్సిపల్ కమీషనర్ రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను వెలికితీయడంతో పాటు శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, జట్టుస్ఫూర్తిని పెంపొందించేందుకు ఇలాంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను తదుపరి స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓటమి నుంచి పాఠాలు నేర్చుకుంటూ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్,వైస్ ఛైర్ పర్సన్ గీత, కౌన్సిలర్ లు పాపి శెట్టి రాము, ఎనమల్ల రమేష్, ఎర్రవోలు మహేష్, దుడ్డు ఆంజనేయులు, నాగిళ్ల జగన్, కో ఆప్షన్ సభ్యులు చుక్క అల్లాజీ గౌడ్, మండల విద్యాధికారి పగడాల పాండు, ట్రస్మా సభ్యులు, అవ్వారి శివలింగం, గోలి శ్రీను, మహమూద్,సురేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మురసు తుపాను నష్టంపై ఏపీకి తక్షణ సాయం అందించండి.. కేంద్రానికి సీఎం చంద్రబాబు లేఖ

-తక్షణమే మధ్యంతర ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి

-ప్రాథమిక అంచనాల ప్రకారం రూ. 1,919 కోట్ల నష్టం

-వారం రోజుల వ్యవధిలోనే రెండు తుపానులతో తీవ్ర నష్టం

-వ్యవసాయ, ఉద్యాన పంటలకు భారీ నష్టం వాటిల్లినట్లు వెల్లడి

అమరావతి, ఏపీ బ్యూరో, జర్నలిస్ట్ డైరీ : 'మురసు' తుపాను ధాటికి అతలాకుతలమైన ఆంధ్రప్రదేశ్‌కు తక్షణమే మధ్యంతర ఆర్థిక సాయం అందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన శుక్రవారం కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. వారం రోజుల వ్యవధిలోనే రాష్ట్రాన్ని రెండు తుపానులు చుట్టుముట్టడంపై ఆయన తన లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు.
అర్నాబ్' తుపాను ప్రభావం నుంచి రాష్ట్రం కోలుకోక ముందే, 'మురసు' తుపాను



అక్టోబర్ 27న సంభవించిన 'అర్నాబ్' తుపాను ప్రభావం నుంచి రాష్ట్రం కోలుకోక ముందే, 'మురసు' తుపాను రూపంలో మరో విపత్తు విరుచుకు పడిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. భారీ వర్షాలు, ఈదురుగాలుల వల్ల విద్యుత్ నెట్‌వర్క్, రహదారులు సహా మౌలిక సదుపాయాలు అస్తవ్యస్తమయ్యాయని వివరించారు. ఒకే సీజన్‌లో రెండుసార్లు ప్రకృతి వైపరీత్యాలు సంభవించడంతో రైతులు, మత్స్యకారులు తీవ్రంగా నష్టపోయారని ఆయన తెలిపారు.'మురసు' తుపాను కారణంగా రూ. 1,919.59 కోట్ల మేర నష్టం
'మురసు' తుపాను కారణంగా రాష్ట్రానికి ప్రాథమికంగా రూ. 1,919.59 కోట్ల మేర నష్టం వాటిల్లిందని అంచనా వేసినట్లు చంద్రబాబు తన లేఖలో పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1,43,122 హెక్టార్లలో వ్యవసాయ పంటలకు నష్టం వాటిల్లగా, దీని విలువ సుమారు రూ. 874.96 కోట్లుగా ఉండవచ్చని తెలిపారు. అదేవిధంగా, 6,504 హెక్టార్లలో ఉద్యాన పంటలు దెబ్బ తినడంతో రూ. 337.10 కోట్ల నష్టం వాటిల్లిందని వివరించారు. వీటితో పాటు పశుసంవర్ధక, ఆక్వాకల్చర్, గృహనిర్మాణం, విద్యుత్, పంచాయతీరాజ్, విద్యా, ఆరోగ్య రంగాలు సైతం భారీగా ప్రభావితమయ్యాయని వెల్లడించారు.



15 రోజుల్లోగా కేంద్రానికి సమగ్ర నివేదిక సమర్పిస్తామన్న సీఎం
వరద నీరు తగ్గుముఖం పట్టగానే నష్టానికి సంబంధించి పూర్తిస్థాయి అంచనాలను రూపొందించి, 15 రోజుల్లోగా కేంద్రానికి సమగ్ర నివేదిక సమర్పిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. నష్టపోయిన రైతులు, మత్స్యకారులు, బాధితులను ఆదుకోవడంతో పాటు, దెబ్బతిన్న మౌలిక సదుపాయాలను పునరుద్ధరించేందుకు తక్షణమే మధ్యంతర ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు

హామీలు మరిచిన కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలి

బిజెపి రాష్ట్ర నాయకులు ముచర్ల జనార్దన్ రెడ్డి

మిడ్జిల్,నవంబర్ 07, జర్నలిస్ట్ డైరీ: ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ మరిచి పోయింది ఆపార్టీకి ప్రజలు బుద్ధి చెప్పాలని బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి నామాజీ ఒక ప్రకటనలో కోరారు.హామీల అమలు లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయిందనీ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు గడిచిన ఎన్నికల సమయంలో ప్రజ లకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తి గా విఫలమైందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించి న ఆరు గ్యారంటీలను నేటి కీ పూర్తిస్థాయిలో అమలు చేయలేదని, ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు.కళ్యాణలక్ష్మి పథకం ద్వారా తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయడం లేదని, అత్తా కోడళ్లకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం, సామాజిక భద్రత పెన్షన్ల పెంపు, 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా, నిరుద్యోగ భృతి,విద్యార్థినులకు స్కూటీలు, అంబేద్కర్ దళిత బంధు వంటి హామీ లను ఇప్పటికీ నెరవేర్చలేదని విమర్శించారు. జిల్లా కేంద్రంలో పూర్తిస్థాయి ప్రభు త్వ ఆసుపత్రి లేదని, ప్రజల కు అవసరమైన వైద్య సదు పాయాలు అందుబాటులో లేవని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని కోరారు.



మురసు తుఫాన్ నష్టంపై సీఎం చంద్రబాబు సమీక్ష.. ఆదివారం లోగా నిత్యావసరాల పంపిణీ పూర్తి చేయాలని ఆదేశం!

-ఈ నెల 9లోగా పంట నష్టం అంచనాలు పూర్తి

-ఉద్యాన పంటల నష్టం అంచనాలు 92 శాతం పూర్తి

-తుపాను ప్రభావిత 1,825 గ్రామాల్లో విద్యుత్ పునరుద్ధరణ పనులు

-ఇప్పటివరకు 3.82 లక్షల కుటుంబాలకు నిత్యావసరాల పంపిణీ

-రైతు బజార్లలో కిలో ఉల్లిపాయలు రూ.35కే విక్రయం

-రేషన్ దుకాణాల్లో తక్కువ ధరలకు పామాయిల్, -కందిపప్పు, గోధుమ పిండి

అమరావతి, ఏపీ బ్యూరో, జర్నలిస్ట్ డైరీ : మురసు తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు, విద్యుత్ పునరుద్ధరణ, పంట నష్టం అంచనాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. శనివారం క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్, రెవెన్యూ, విద్యుత్, వ్యవసాయ తదితర శాఖల ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. తుపాను బాధితులకు నిత్యావసర సరకుల పంపిణీ, తక్షణ ఆర్థిక సాయం అందించే ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. పంట నష్టం అంచనాలను త్వరగా పూర్తి చేయాలని సూచించారు.
దెబ్బతిన్న ఉద్యాన పంటలకు సంబంధించి 92 శాతం నష్టం అంచనాలు పూర్తయ్యాయని అధికారులు సీఎంకు వివరించారు. వ్యవసాయ పంటల నష్టాల అంచనా ఈ నెల 9వ తేదీ నాటికి పూర్తవుతుందని తెలిపారు. గతంలో వచ్చిన అర్నబ్ తుపాను కారణంగా సుమారు 30 వేల విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయని,



అన్ని గ్రామాల్లో విద్యుత్ సరఫరాను పునరుద్ధరించినట్లు వెల్లడించారు. మురసు తుపాను ప్రభావిత 1,825 గ్రామాల్లో విద్యుత్ పునరుద్ధరణ పనులు చేపట్టగా.. ఇప్పటివరకు 7,850 దెబ్బతిన్న స్తంభాలను బాగు చేసినట్లు తెలిపారు.

తుపాను బాధితులకు నిత్యావసర సరకుల పంపిణీ

తుపాను బాధితులకు నిత్యావసర సరకుల పంపిణీ కొనసాగుతోందని పౌరసరఫరాల శాఖ అధికారులు చెప్పారు. ఇప్పటివరకు 3.82 లక్షల కుటుంబాలకు సరకులు అందించినట్లు వెల్లడించారు. ఆదివారం నాటికి పంపిణీని పూర్తిచేస్తామని సీఎంకు తెలిపారు.
బహిరంగ మార్కెట్‌లో నిత్యావసర సరకుల ధరలను నియంత్రణ చర్యలపైనా చంద్రబాబు ఆరా
మరోవైపు బహిరంగ మార్కెట్‌లో నిత్యావసర సరకుల ధరలను నియంత్రించేందుకు తీసుకుంటున్న చర్యలపైనా చంద్రబాబు ఆరా తీశారు. ఉల్లిపాయలు, బియ్యం, పామాయిల్, గోధుమ పిండి, కందిపప్పు ధరలు సామాన్యులకు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. రైతుబజార్ల ద్వారా కిలో ఉల్లిపాయలను రూ.35కే విక్రయిస్తున్నామని అధికారులు తెలిపారు. ఇందుకోసం 8 వేల క్వింటాళ్ల ఉల్లిపాయలను మార్కెట్‌లోకి తీసుకొచ్చినట్లు వివరించారు.
బియ్యం ధరల నియంత్రణకు మిల్లర్లు, హోల్‌సేల్ వ్యాపారులతో చర్చలు
బియ్యం ధరల నియంత్రణకు మిల్లర్లు, హోల్‌సేల్ వ్యాపారులతో చర్చలు జరిపినట్లు అధికారులు చెప్పారు. బహిరంగ మార్కెట్‌లో బీపీటీ సోనా, సాంబ, కేఎన్ఎం రకాల బియ్యాన్ని కిలో రూ.66కు, హెచ్ఎంటీ, ఆర్ఎన్ఆర్ రకాలను రూ.76కు, జై శ్రీరామ్ రకాన్ని రూ.82కు, సాధారణ రకం బియ్యాన్ని రూ.47కు విక్రయించేందుకు వ్యాపారులు అంగీకరించినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించిన 204 మంది వ్యాపారులపై కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు.
ధరణి బ్రాండ్ బియ్యాన్ని రైతు బజార్లలో అందుబాటులోకి
ధరణి బ్రాండ్ బియ్యాన్ని రైతు బజార్లలో అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు అధికారులు తెలిపారు. బహిరంగ మార్కెట్‌లో కిలో రూ.70 పలుకుతున్న బియ్యాన్ని రైతుబజార్లలో రూ.50కే విక్రయిస్తున్నామని చెప్పారు. బీపీటీ రకం బియ్యాన్ని కిలో రూ.49కు అందిస్తున్నట్లు వివరించారు. ఇప్పటివరకు 150 కౌంటర్ల ద్వారా 27,430 క్వింటాళ్ల బియ్యాన్ని విక్రయించగా.. 1.03 లక్షల కుటుంబాలు కొనుగోలు చేసినట్లు తెలిపారు. రేషన్ దుకాణాల ద్వారా లీటరు పామాయిల్ రూ.125కు, కిలో కందిపప్పు రూ.100కు, గోధుమ పిండి రూ.25కు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్‌తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు

దీపావళి పండుగకు బతుకమ్మ సంబరాలు....!



ఉమ్మడి వరంగల్, నవంబర్ 7 జర్నలిస్ట్ డైరీ: దీపావళి పండగ పురస్కరించుకొని మూడు రోజులపాటు ప్రత్యేక బతుకమ్మ వేడుకలు నిర్వహించడం హనుమకొండ జిల్లాలోని హసన్పర్తి మండలం సీతంపేటలో ఆనవాయితీగా కొనసాగుతుంది. వందల ఏళ్ల చరిత్ర ఉన్న ఈ సంప్రదాయంలో భాగంగా ఆదివారం కేదారేశ్వర వ్రతం, సోమవారం జోడద్దుల ప్రతిమ పూజ ఊరేగింపు, మంగళవారం చిత్రాల బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తారని , ఈ ఉత్సవాల్లో గ్రామస్తులు అంత పాల్గొంటారని పేర్కొన్నారు

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక



‘అలియాస్ రుక్మిణి’లో యంగ్ లుక్‌లో నితిన్..
కృష్ణగా సరికొత్త అవతారం!



నేచురల్ స్టార్ నాని నిర్మాణంలో తెరకెక్కుతున్న మరో ఆసక్తికరమైన చిత్రం ‘అలియాస్ రుక్మిణి’. ‘కోర్ట్’ సినిమాతో నిర్మాణ రంగంలో మంచి విజయాన్ని అందుకున్న నాని, తన యూనానిమస్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఈ రొమాంటిక్ డ్రామాను నిర్మిస్తున్నారు. ‘దండోరా’ సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న మురళీకాంత్ దేవసోత్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. నితిన్ హీరోగా నటిస్తుండగా, ఆఫియా సయ్యద్ కథానాయికగా కనిపించనున్నారు. దీపి్త గంట ఈ చిత్ర నిర్మాణ బాధ్యతలు చేపట్టారు. తాజాగా చిత్ర బృందం విడుదల చేసిన ప్రమోషనల్ వీడియో ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచుతోంది. ఇందులో నితిన్ కృష్ణ అనే పాత్రలో సరికొత్త అవతారంలో కనిపించారు. రుక్మిణి తన జీవితంలోకి రాకముందు కృష్ణ ఎలా ఉండేవాడు? అతడి యవ్వనం, అల్లరి, అమాయకత్వం ఎలా ఉండేవి? అనే అంశాలను ఈ వీడియో ద్వారా పరిచయం చేశారు. ముఖ్యంగా నితిన్ లుక్ అభిమానులను ఆకట్టుకుంటోంది.ఈ ప్రమోషనల్ వీడియోలో దర్శకుడు మురళీకాంత్ దేవసోత్.. రుక్మిణి పాత్రలో నటిస్తున్న ఆఫియా సయ్యద్‌తో యువకుడైన కృష్ణ గురించి మాట్లాడతారు. ఆ తర్వాత నితిన్ ఎంట్రీ ఇస్తారు. ఈ సినిమాలో ఆయన దాదాపు పదేళ్లు చిన్నవాడిగా కనిపించేలా తన రూపాన్ని మార్చుకున్నారు. చక్కగా సెట్ చేసిన జుట్టు, పలుచటి మీసం, ఆవాలు రంగు టీషర్ట్‌తో చాలా యంగ్‌గా కనిపించారు. ఓ డెస్క్ దగ్గర పెన్ను పట్టుకుని ఆలోచనల్లో మునిగిపోయిన యువకుడిగా ఆయన కనిపించిన తీరు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నితిన్ కొత్త లుక్ చూసి ఆఫియా సయ్యద్ సైతం ఆశ్చర్యపోయినట్లు వీడియోలో చూపించారు. కృష్ణ పాత్రలో నితిన్ చూపించిన అమాయకత్వం, యవ్వనపు ఉత్సాహం ఈ ప్రచార వీడియోకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నితిన్, ఆఫియా సయ్యద్ జోడీ కూడా సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని చిత్ర బృందం భావిస్తోంది. వీరిద్దరి మధ్య సాగే ప్రేమకథ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించనుంది. ఇప్పటికే ఈ సినిమా సంగీత ప్రచారాన్ని కూడా ప్రారంభించారు. ఇందులో భాగంగా విడుదల చేసిన తొలి పాట ‘రుకు రుకు రుక్మిణి’ సంగీత ప్రియులను ఆకట్టుకుంటోంది. విజయ్ బుల్గానిన్ స్వరపరిచిన ఈ మెలోడీ పాటలో రుక్మిణిపై కృష్ణకు ఉన్న ప్రేమాభిమానాలను అందంగా ఆవిష్కరించారు. పాటకు మంచి స్పందన రావడంతో సినిమాపై ఆసక్తి మరింత పెరిగింది. తాజాగా విడుదలైన కృష్ణ యువకుడి లుక్ వీడియోతో ‘అలియాస్ రుక్మిణి’ మరోసారి వార్తల్లో నిలిచింది. విభిన్నమైన పాత్రలు ఎంచుకుంటున్న నితిన్ ఈ చిత్రంలో యంగ్ కృష్ణగా ఎలా అలరిస్తారో చూడాలి. రొమాంటిక్ కథాంశం, ఆకట్టుకునే సంగీతం, నితిన్ సరికొత్త లుక్‌తో ప్రేక్షకుల్లో అంచనాలు పెంచుతున్న ఈ చిత్రం డిసెంబర్ 4న థియేటర్లలో విడుదల కానుంది.

రజనీకాంత్ సినిమాలో శ్రీలీల.. క్రేజీ ఛాన్స్!



టాలీవుడ్‌లో వరుస సినిమాలతో బిజీగా ఉన్న యువ నటి శ్రీలీలకు మరో భారీ అవకాశం దక్కినట్లు సినీ వర్గాల్లో వార్తలు వినిపిస్తున్నాయి. సూపర్‌స్టార్ రజనీకాంత్ నటిస్తున్న ‘ధర్మన్’ సినిమాలో ఆమె భాగం కానున్నట్లు తాజా సినీ అప్‌డేట్స్ వెల్లడిస్తున్నాయి. ఈ చిత్రంలో శ్రీలీల కీలక పాత్రలో కనిపించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. తెలుగు చిత్ర పరిశ్రమలో తనదైన గుర్తింపు తెచ్చుకున్న శ్రీలీల ప్రస్తుతం పలు ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ఈ నేపథ్యంలో రజనీకాంత్ వంటి అగ్ర కథానాయకుడి సినిమాలో నటించే అవకాశం రావడం ఆమె కెరీర్‌కు మరో కీలక అవకాశంగా సినీ అభిమానులు భావిస్తున్నారు. ఇప్పటికే టాలీవుడ్‌లో మంచి క్రేజ్ సంపాదించుకున్న ఆమె, ఈ ప్రాజెక్టుతో కోలీవుడ్‌లోనూ మరింత గుర్తింపు తెచ్చుకునే అవకాశం ఉందని సినీ వర్గాలు చర్చించుకుంటున్నాయి. ‘ధర్మన్’లో శ్రీలీల పాత్ర ఎలా ఉండబోతోంది? కథలో ఆమెకు ఎంత ప్రాధాన్యం ఉంటుంది? రజనీకాంత్‌తో ఆమె స్క్రీన్ షేరింగ్ ఎలా ఉండనుంది? అనే విషయాలపై అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. చిత్ర బృందం నుంచి అధికారిక వివరాలు వెలువడితే ఈ వార్తపై మరింత స్పష్టత రానుంది.

‘మైసా’ కోసం రష్మిక కఠిన శిక్షణ..
యాక్షన్‌తో అదరగొట్టనుందా?

–గోండు యువతిగా సరికొత్త పాత్రలో రష్మిక మందన్న



నటి రష్మిక మందన్న తన కెరీర్‌లో మరో విభిన్నమైన పాత్రతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది. ‘మైసా’ చిత్రంలో ఆమె గోండు యువతిగా కనిపించనుంది. ఇప్పటివరకు చేసిన పాత్రలకు భిన్నంగా ఇందులో పూర్తిస్థాయి యాక్షన్ అవతారంలో అలరించనుందని చిత్ర వర్గాల సమాచారం. ఈ పాత్ర కోసం రష్మిక ప్రత్యేక శిక్షణ తీసుకున్నట్లు తెలుస్తోంది. కథకు అనుగుణంగా శారీరకంగా సిద్ధమవుతూ, పోరాట సన్నివేశాల కోసం కఠినంగా సాధన చేసినట్లు ప్రచారం జరుగుతోంది. ‘మైసా’ను యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిస్తున్నారు. కథానాయిక పాత్రకు ప్రాధాన్యమున్న ఈ చిత్రంలో రష్మిక గోండు యువతిగా సరికొత్త లుక్‌లో కనిపించనుంది. పాత్ర స్వభావం, నేపథ్యానికి తగ్గట్టుగా ఆమె నటనతో పాటు యాక్షన్ సన్నివేశాలపైనా ప్రత్యేక దృష్టి పెట్టినట్లు సమాచారం. భారీ ఫైట్ సీక్వెన్స్‌లు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయని చిత్ర బృందం భావిస్తోంది. ఈ సినిమాలో అండర్‌వాటర్ ఫైట్ సీక్వెన్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. నీటి అడుగున చిత్రీకరించే పోరాట సన్నివేశాల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలుస్తోంది. సాధారణ యాక్షన్ సన్నివేశాలకు భిన్నంగా ఉండే ఈ ఎపిసోడ్ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించనుందని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. రష్మిక ఈ సన్నివేశాల్లో ఎలా కనిపించనుందన్న ఆసక్తి అభిమానుల్లో నెలకొంది. వరుస విజయవంతమైన చిత్రాలతో ప్రేక్షకులకు చేరువైన రష్మిక, ‘మైసా’తో మరోసారి తనలోని కొత్త కోణాన్ని ఆవిష్కరించేందుకు ప్రయత్నిస్తోంది. గోండు యువతి పాత్ర, యాక్షన్ సన్నివేశాలు, అండర్‌వాటర్ పోరాట ఘట్టం సినిమాపై అంచనాలను పెంచుతున్నాయి. ఈ చిత్రం నవంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. విడుదలకు ముందే రష్మిక కొత్త అవతారంపై సినీ అభిమానుల్లో ఆసక్తి నెలకొంది.

టాలీవుడ్‌కు అండగా పాయల్ రాజ్‌పుత్!



తెలుగు చిత్ర పరిశ్రమ తనకు గుర్తింపు, అవకాశాలు కల్పించిందని హీరోయిన్ పాయల్ రాజ్‌పుత్ పేర్కొంది. తన కెరీర్‌కు టాలీవుడ్ ఎంతో సహకరించిందని, తనకు నటిగా ఎదిగేందుకు మంచి వేదిక కల్పించిందని తెలిపింది. అవకాశాలు ఇచ్చిన పరిశ్రమకు ఎప్పటికీ రుణపడి ఉంటానని, టాలీవుడ్ చేసిన సాయాన్ని మర్చిపోలేనని స్పష్టం చేసింది. ఇటీవల నటి రాధిక ఆప్టే తెలుగు చిత్ర పరిశ్రమపై చేసిన వ్యాఖ్యలు చర్చకు దారితీసిన నేపథ్యంలో పాయల్ స్పందన ప్రాధాన్యం సంతరించుకుంది. పరిశ్రమలో తనకు లభించిన అవకాశాలు, ప్రోత్సాహాన్ని గుర్తుచేసుకుంటూ ఆమె తెలుగు సినీ రంగంపై ప్రశంసలు కురిపించింది. ఒక నటిగా తన ప్రయాణంలో టాలీవుడ్ కీలక పాత్ర పోషించిందని పేర్కొంది. తెలుగు ప్రేక్షకులు తనను ఆదరించారని, పరిశ్రమ తనకు మంచి గుర్తింపును అందించిందని పాయల్ అభిప్రాయపడింది. తనకు అవకాశాలు కల్పించిన వారిని, తనను ప్రోత్సహించిన పరిశ్రమను ఎప్పటికీ మర్చిపోనని తెలిపింది. రాధిక ఆప్టే వ్యాఖ్యల నేపథ్యంలో పాయల్ చేసిన ఈ వ్యాఖ్యలు సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.



చిరంజీవితో నటించడం గర్వంగా ఉంది..

మలయాళ నటి అనస్వర రాజన్ తెలుగు చిత్ర పరిశ్రమపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. మెగాస్టార్ చిరంజీవితో కలిసి నటించే అవకాశం రావడం తనకు ఎంతో గర్వంగా ఉందని తెలిపింది. తెలుగు సినిమాల్లో పనిచేయడం ఆనందంగా ఉందని, టాలీవుడ్ తనకు మంచి అవకాశాలను అందిస్తోందని పేర్కొంది. భవిష్యత్తులోనూ తెలుగు చిత్రాల్లో మరిన్ని మంచి పాత్రలు చేయాలని ఉందని తన మనసులోని మాటను వెల్లడించింది. మలయాళ చిత్ర పరిశ్రమలో నటిగా గుర్తింపు తెచ్చుకున్న అనస్వర రాజన్‌కు తెలుగులోనూ అవకాశాలు వస్తున్నాయి. ఈ క్రమంలో చిరంజీవితో కలిసి పనిచేసే అవకాశం రావడాన్ని తన కెరీర్‌లో ప్రత్యేకమైన అనుభవంగా ఆమె భావిస్తోంది. మెగాస్టార్‌తో తెరను పంచుకోవడం గర్వకారణమని పేర్కొంటూ, ఆయనతో కలిసి పనిచేయడం పట్ల తన ఆనందాన్ని వ్యక్తం చేసింది. తెలుగు చిత్ర పరిశ్రమలో పనిచేయడం ద్వారా కొత్త అనుభవాలు, మంచి అవకాశాలు లభిస్తున్నాయని అనస్వర తెలిపింది. భాషతో సంబంధం లేకుండా మంచి కథలు, ప్రాధాన్యమున్న పాత్రలు ఎంచుకోవాలన్న ఆసక్తి తనకు ఉందని పేర్కొంది. టాలీవుడ్‌లో మరిన్ని ప్రాజెక్టులు చేయాలని ఎదురుచూస్తున్నట్లు వెల్లడించింది. చిరంజీవితో నటించే అవకాశం, తెలుగు సినిమాలపై ఆమె వ్యక్తం చేసిన అభిప్రాయాలు ప్రస్తుతం సినీ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. రాబోయే రోజుల్లో అనస్వర రాజన్ టాలీవుడ్‌లో మరిన్ని చిత్రాలతో ప్రేక్షకులను పలకరించనుందా అన్న ఆసక్తి అభిమానుల్లో నెలకొంది.

Printed, Published and Owned by SITARALLA SRIRAMULU and Printed at M/s SRI DIVYA PRINTERS, Plot No. 33 & 34, 2nd Floor, Vasthu Colony, LB Nagar, Ranga Reddy, Telangana - 500074 and Published at H.No. 10-1-101/10. Bhagya Nagar Colony, Lingojiguda, Saroornagar, Ranga Reddy, Telangana - 500035. EDITOR: SITARALLA SRIRAMULU , RNI. No. TELTEL/2015/62524. Cell: 9966443465